


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :191 శనివారం , నవంబర్ 01, 2025, పేజీలు -20 వెల :5/-


తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్.. బకాయిలు విడుదల..

## వెయ్యి కోట్ల పెండింగ్ బిల్లులు విడుదల



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ. 1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ. 712 కోట్లను రిలీజ్ చేశారు. రూ. 10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల -మిగతా2లో

# కబ్జాలపై ఉక్కుపాదం మోపాలి...



## సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వరంగల్ నగరంలో చెరువులు, నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులతో -మిగతా2లో



## ఏ శాఖ ఇచ్చినా ఓకే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. ఈ మేరకు.. అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. -మిగతా2లో

# మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం

"ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేలు, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు, పంట నష్టం కింద ఎకరాకు రూ.10వేలు చెల్లించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దని.. అందర్నీ ఆదుకుంటామని భరోసా కల్పించారు. వర్షాలు తగ్గాయి కాబట్టి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని అధికారులని ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లాలోని కాపువాడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. -మిగతా2లో

## అజహరుద్దీన్‌పై అక్కసు ఎందుకూ ? మహేష్ కుమార్ గౌడ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** క్రికెట్ మాజీ కెప్టెన్ అజహరుద్దీన్‌ను రాష్ట్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి అంత అక్కసు ఎందుకని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం రాజ్‌భవన్‌లో అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవానికి పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ అజహరుద్దీన్‌పై కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అజహరుద్దీన్‌పై కేసులు ఉన్నాయని, దేశ ద్రోహి అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడం -మిగతా2లో

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు -2లో

## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది

### 500 రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వం రాబోతుంది




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు -2లో



## విరిగిపడిన కొండచరియలు..

### 21 మందికి పైగా మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ద్వీప దేశమైన పపువా న్యూగినియాలోని ఎత్తైన ప్రాంతాల్లో శుక్రవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడి 21 మందికి పైగా మృతి చెందారు. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా మీడియా నివేదించింది. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో జరిగింది. ఎంగా ప్రావిన్స్‌లోని కుకాస్ గ్రామంలోని -2లో

# నిండుకుండలా పాలేరు జలాశయం

- 48వేల క్యూసెక్కుల వరద రాక - 26అడుగులకు చేరిన నీటిమట్టం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పాలేరు జలాశయానికి వరద కొనసాగుతోంది, గురువారం సాయంత్రానికి అధికారుల అంచనా ప్రకారం సుమారు 45వేల క్యూసెక్కులనీరు పరీవాహకప్రాంతాలనుంచి పాలేరు జలాశయానికి వస్తోంది. ముఖ్యంగా వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో వరద పోటెత్తుతోంది. దీంతో నిండుకుండను తలపిస్తోంది. జలాశయం ఫాలింగ్ గేట్ల ద్వారా బయటకు వదులుతున్నారు. దీంతో పాలేరు ఏటి వారగా ఉన్న, పరిసర ప్రాంతాల్లోని వరిపొలాలన్నీ నీటమునిగాయి. చేతికందాల్సిన-2లో

## మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు..

-అంతర్జాతీయ ఆర్య మహా సమ్మేళన్‌లో మోదీ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశంలో మహిళల భాగస్వామ్యం రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్ -మిగతా2లో

## సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు కేవలంనెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చు-మిగతా2లో

## ఎవరెస్ట్ శిఖరం వద్ద కుప్ప కూలిన హెలికాప్టర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఏడా ప్రపంచంలో అతి ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టు వద్ద ఘోర ప్రమాదం జరిగింది. ట్రెక్కర్లను తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుండగా హెలికాప్టర్ కుప్ప -2లో



## ఎకరాకు రూ.10 వేలు కాదు.. రూ.50 వేలు పరిహారం ఇవ్వాలి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళు అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్.. బకాయిలు విడుదల..

-మొదటి పేజీ **తరువాయి:** 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

# ఏ శాఖ ఇచ్చినా ఓకే: మంత్రి అజారుద్దీన్

-మొదటి పేజీ **తరువాయి:** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటినీ వేర్వురుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది.

# అజహరుద్దీన్‌పై అక్కసు ఎందుకూ ?

-మొదటి పేజీ **తరువాయి:** సమంజసం కాదన్నారు. ఎక్కడ కేసులు ఉన్నాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. క్రికెట్ మాజీ కెప్టెన్‌గా ప్రఖ్యాతి చెందిన, ఎంపీగా సేవలందించిన అజర్ గురించి కేంద్ర మంత్రికి తెలియకపోవడం బాధాకరమని అన్నారు. మైనారిటీ వర్గానికి చెందిన అజర్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటే అక్కసు ఎందుకని ఆయన ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు మంత్రివర్గంలోకి తీసుకున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తోసిపుచ్చారు. అజర్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని తమ పార్టీ అధిష్టానం మూడు నెలల ముందే నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. మైనారిటీ నాయకున్ని అవమానించడం భావ్యం కాదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# నిండుకుండలా పాలేరు జలాశయం

-మొదటి పేజీ **తరువాయి:** చేతికందాల్సిన పంట నీటిమునుగుతుందని వాపోయారు. అయితే శుక్రవారం ఉదయం వరకు వరద ప్రవాహం ఇలాగే కొనసాగేఅవకాశం ఉన్నట్లు ఇరిగేషన్ ఎస్‌ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. పరీవాహకప్రాంతం ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పాలేరు జలాశయం చుట్టూఉన్న గ్రామాల్లోని వరిపొలాలు సైతం నీటమునిగాయి.

**పర్యాటకుల సందడి**

జలాశయం నిండుకుండలా మారడంతో పర్యాటకులు సందడిపెరిగింది. దీంతో సెల్ఫీలు తిగేందుకు ఆసక్తి కనబరుస్తుండటంతో ప్రమాదాలు జరగకుండా కూసుమంచి ఎస్ఐ నాగరాజు సిబ్బందిని ఏర్పాటుచేశారు.

# రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది: కేటీఆర్

-మొదటి పేజీ **తరువాయి:** కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

# ఎవరెస్ట్ శిఖరం వద్ద కుప్ప కూలిన హెలికాప్టర్

-మొదటి పేజీ **తరువాయి:** ప్రపంచంలో అతి ఎత్తైన శిఖరం మౌంట్ ఎవరెస్టు వద్ద ఘోర ప్రమాదం జరిగింది. ట్రెక్కర్లను తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుండగా హెలికాప్టర్ కుప్ప కూలింది. నేపాల్ వైపు ఎవరెస్టు శిక్షరం వద్ద తీవ్రంగా మంచు కురుస్తుండగా.. అక్కడ చిక్కుకుపోయిన ట్రెక్కర్లను రక్షించేందుకు చేపట్టిన ఆపరేషన్ ఫెయిల్ అయింది. అక్టోబర్ 29 బుధవారం తెల్లవారుజామున మంచుతో కప్పబడిన హెలిప్యాడ్‌పై ఆల్టిట్యూడ్ ఎయిర్ H125 హెలికాప్టర్ జారిపడి లోయలోకి కూలిపోయింది. ఇందుకు సంబంధించిన వీడియో SMలో వైరల్ అవుతోంది.

# కబ్జాలపై ఉక్కుపాదం మోపాలి.. సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్

-మొదటి పేజీ **తరువాయి:** ఈ సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. నాళాల కబ్జాపై ఉక్కుపాదం మోపాలని సీఎం వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావొద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరుగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. వరంగల్‌లో నాలాలు, చెరువుల కబ్జాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. వరంగల్‌లో మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం ఎందుకు లేదని ప్రశ్నించారు. వరంగల్ స్మార్ట్ సిటీ పథకంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆజ్ఞాపించారు. స్మార్ట్ సిటీ పథకంలో ఇంకా నిధులు అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దని ఆజ్ఞాపించారు. క్షేత్రస్థాయిలో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలని సూచించారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యాకృత్యమైందని.. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యం వదలండి.. క్షేత్రస్థాయికి వెళ్లాలని హుకుం జారీ చేశారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్స్ చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం: సీఎం రేవంత్ రెడ్డి

-మొదటి పేజీ **తరువాయి:** అలాగే, పోతననగర్‌లో ముంపు ప్రాంతాలని పరిశీలించారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. అన్ని నివేదికలు సమీకరించి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టాలని సూచించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని కేంద్ర ప్రభుత్వం వదిలేస్తే కుదరదని హెచ్చరించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. పూర్తి నివేదికలు వస్తే కేంద్ర ప్రభుత్వానికి పరిహారం కోసం రిక్వెస్ట్ పంపిస్తామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లేకపోతే నష్టం జరుగుతుందని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

# తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

-మొదటి పేజీ **తరువాయి:** ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

**ఇంటర్ ఫస్ట్ ఇయర్ షెడ్యూల్ 2026**

25- 02 -2026 : పార్ట్ 1 (సెకండ్ లాంగ్వేజ్ -1) 27- 02 -2026 : పార్ట్ 2 - ఇంగ్లీష్ పేపర్ -1 02- 03 -2026 : మ్యాథ్స్ 1ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ 5- 03 -2026 : మ్యాథ్స్ పేపర్ 1బీ, జువాలజీ, హిస్టరీ -1 9- 03 -2026 : ఫిజిక్స్, ఎకనామిక్స్ -1 12- 03 -2026 : కెమిస్ట్రీ, కామర్స్ 17- 03 -2026 : మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జియోగ్రఫీ - 1

**ఇంటర్ సెకండ్ ఇయర్ షెడ్యూల్**

26- 02 -2026 : పార్ట్ 2 (సెకండ్ లాంగ్వేజ్ -2) 28- 02 -2026 : పార్ట్ 1 - ఇంగ్లీష్ పేపర్ -2 03- 03 -2026 : మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ -2 6- 03 -2026 : మ్యాథ్స్ పేపర్ 2బీ, జువాలజీ, హిస్టరీ -2 10- 03 -2026 : ఫిజిక్స్, ఎకనామిక్స్-2 13- 03 -2026 : కెమిస్ట్రీ, కామర్స్ -2 16-03- 2026: పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ 2, 18- 03 -2026 : మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ 1, జియోగ్రఫీ - 1

# విరిగిపడిన కొండచరియలు..21 మందికి పైగా మృతి

-మొదటి పేజీ **తరువాయి:** ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో జరిగింది. ఎంగా ప్రావిన్స్‌లోని కుకాస్ గ్రామంలోని ప్రజలు నిద్రిస్తున్న సమయంలో కొండచరియలు విరిగిపడడంతో ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ శిథిలాల కిందే ప్రజలు సమాధి అయ్యారని స్థానిక పోలీసులు మీడియాకు తెలిపినట్లు ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఎబిసి) పేర్కొంది. ఎంగా గవర్నర్ పీటర్ ఇపాటాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనలో 30 మంది స్థానికులు మృతి చెందారు. ఇప్పటికే 18 మంది మృతదేహాలను వెలికితీశారు అని చెప్పారు. పోలీసులు మాత్రం మృతుల సంఖ్య 21 అని మాత్రమే మీడియాకు చెప్పారు. సహాయాన్ని అందించమని పపువా న్యూగినియాకు ఐక్యరాజ్యసమితి మానవతా సలహాదారుగా ఉన్న మేట్ బాగోస్సి మాత్రం తక్షణమే స్పందించలేదు. కాగా, గతేడాది మేలో ఎంగాలో కొండచరియలు విరిగిపడడంతో 670 మంది గ్రామస్తులు మృతి చెందారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. అయితే పపువా న్యూగినియా ప్రభుత్వం రెండు వేల మందికిపైగా శిథిలాల కిందే సమాధి అయ్యారని తెలిపింది.

# మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు..

-మొదటి పేజీ **తరువాయి:** దేశంలో మహిళల భాగస్వామ్యం రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధవిమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. 'రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు.

**రెండేళ్లుగా నిరంతర మేథోయజ్ఞం**

దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత ఏడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌తో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని, అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. దేశ వైదిక గుర్తింపును, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, ఆర్యసమాజ్ 150 ఏళ్ల సేవలకు సంబంధించిన స్మారక నాణేలను ప్రధాని విడుదల చేశారు.

# సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు: కిషన్ రెడ్డి

-మొదటి పేజీ **తరువాయి:** కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. పటేల్ చొరవతోనే తెలంగాణలో మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి తెలిపారు. నిజాం నిరంకుశత్వంపై ఉక్కు పాదం మోపిన ఘనుడు పటేల్ అని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి తెలంగాణ గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరవేశారన్నారు. ఈ ఏడాది అంతా పటేల్ 150 జయంతి ఉత్సవాలను తెలంగాణలో ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు పటేల్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సర్దార్ స్ఫూర్తితో ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారని.. వికసిత భారత్ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**ఉక్కు నేత పటేల్: లక్ష్మణ్**

ఉక్కు సంకల్పంతో నిజాం మెడలు వంచిన ఘనుడు పటేల్ అని రాజ్యసభ సభ్యు లక్ష్మణ్ అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేసిన ఉక్కు నేత పటేల్ అని కొనియాడారు. సర్దార్‌ను గౌరవించడానికి కూడా కొన్ని పార్టీలు ఇష్టపడటం లేదని విమర్శించారు. యువతకు స్ఫూర్తిగా అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మోడీది అని చెప్పుకొచ్చారు. దేశానికి పటేల్ స్ఫూర్తిగా కావాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు.

**అది పటేల్ త్యాగఫలితమే: ఏలేటి**

పటేల్ చరిత్రను కనుమరుగు చేశారని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. దేశ సమగ్రత కోసం పాటు పడిన వ్యక్తి పటేల్ అని అన్నారు. ఇవాళ స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే పటేల్ త్యాగఫలితమే అని తెలిపారు. నగరంలో అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

# ఎకరాకు రూ.10 వేలు కాదు.. రూ.50 వేలు పరిహారం ఇవ్వాలి

-మొదటి పేజీ **తరువాయి:** ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరఫున రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. కల్వల మత్తడి రిపేర్ కోసం ముఖ్యమంత్రితో ఎంపీ మాట్లాడాలన్నారు. అటు ఈ ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని.. వారికి ఇదే జీవనాధారమని చెప్పారు. వెంటనే మత్తడి బాగు చేయించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# రన్ ఫర్ యూనిటీ-2కే రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక**

భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్‌లో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ-2కే రన్"ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత ఐక్యతకు



ప్రతీకగా నిలిచారని,ఆయన జీవితం ప్రతి భారతీయు డికి ఆదర్శమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో పటేల్ పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, వివిధ సంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే మా లక్ష్యం

**– సమీకృత కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**– రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో రెండు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ సమీకృత కార్యాలయ భవనాన్ని శుక్రవారం ఉదయం పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆదిత్రి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, జీవిఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థల సౌజన్యంతో ఆధునిక వసతులతో కూడిన భవనం నిర్మించబడిందని తెలిపారు. నీటిపారుదల, గ్రామీణ నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,



అంగన్వాడి వంటి విభాగాల కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ శాఖకు శాశ్వత ప్రాతిపదికన ఆధునిక వసతులతో భవనాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. భవనం నిర్మాణంలో సహకరించిన ఆదిత్రి యాజమాన్యం నాగేశ్వరరావు, సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ



జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, ఆదిత్రి కన్స్ట్రక్షన్స్ ఎండి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బండి శంకర్, పరమేష్ యాదవ్, అధికారులు భీం, సురేష్, శ్రీనివాస్, యాదగిరి, రంగారావు, జయరాం నాయక్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ చిత్ర పటాలకు నివాళిలు అర్పించిన ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు

**– వారి సేవలను గుర్తు చేసుకుంటూ, నివాళీలు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు..**

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31**

భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని హనంకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనమైన నివాళు లర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన



ఇందిరా గాంధీ. 41వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరు



మీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగిందని అన్నారు. చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ మరియు వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలు స్థాయని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో 'ఏక్తా దివస్'

**– సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2కే రన్ కార్యక్రమం**

**లోకేశ్వరం అక్టోబర్ 31 ( తెలంగాణ పత్రిక):**

దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని లోకేశ్వరం ఎస్సై అశోక్ కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించు కొని 'జాతీయ ఐక్యత దినోత్సవం'(ఏక్తా దివస్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లోకేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 2కే రన్ కార్యక్రమాన్ని ఎస్సై అశోక్ స్థానికులతో కలిసి ఉదయం 6 గంటలకు మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తా నుండి



ప్రారంభించి మొహళ గ్రామ క్రాస్ రోడ్డు వరకు కొనసాగించారు. అనంతరం ఎస్ఐ అశోక్ మాట్లాడు తూ దేశ సమగ్రతను కాపాడటంలో దేశాన్ని ఒకే తాటిపైకి తేవడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయాన్ని ప్రతి



పౌరుడు గుర్తెరిగి ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఐక్యత సందేశాన్ని అందివ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మండల కేంద్రంలోని యువకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తుఫాన్ తో ఆగమాగం అయిన పంటలు

**– నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 35వేలు నష్టపరిహారం చెల్లించాలి:బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య**

**మఠంపల్లి, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)**

మొంథ తుఫానుతో పంటలు ఆగమాగం అయి రైతాంగం తీవ్రంగా నష్టపోయారని,నష్టపోయిన ప్రతి ఎకరాకు 35వేల నష్టపరిహారం చెల్లించాలని భారత రాష్ట్ర సమితి మఠంపల్లి మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడు తూ .శుక్రవారం వారం మఠంపల్లి మండల పరిసర ప్రాంతాల్లో తుఫానుకు నీట మునిగిన, నేలమట్టమైన పంట పొలాలను పార్టీ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీట మునిగిన



పొలాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వానాకాలం నాట్లు వేసింది మొదలు నిన్న మొన్నటి వరకు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాంగం అష్ట కష్టాలు పడి పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారన్నారు. తీరా 15 20 రోజు ల్లో పంటలు చేతికొస్తుందన్న దశలో తుఫానుతో రైతు ఆశలు నీరుగారి పోయాయన్నారు. రైతాంగం ఆవేదన తీర్చలేనిదని వెంటనే వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నీట మునిగిన, పడిపోయిన పంట పొలాలను పరిశీలించి సర్వేనెంబర్ వారిగా, రైతుల వారీగా పేర్లను నమోదుచేసి, నివేదికలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. ప్రభుత్వం ఎకరాకు 35 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి, జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఐకెపి కేంద్రాలలో తడిసి ముద్దవుతున్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి సత్యనారాయణ గారు మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి కోకాపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లారు. సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం హరీష్ రావును ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బొల్లారంలో 'రన్ ఫర్ యూనిటీ'




**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక**

భారత ఉక్కుమనిషి, దేశం మొదటి ఉపప్రధాని శ్రీ సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏకతా దివస్‌లో భాగంగా శుక్రవారం ఉదయం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం బొల్లారం పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి నేతృత్వంలో ఖాజిపల్లి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ నుండి 2 కిలోమీటర్ల మేర రన్ నిర్వహించారు. సామాజిక ఐక్యత, జాతీయ ఏకతా ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో రన్ ఫర్ యూనిట్ ఐక్యత సందేశం తో పోలీసుల 2 కే రన్..




**వెల్గటూర్ అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సందర్భంగా స్థానిక ఎస్ ఐ ఉమాసాగర్ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశ సమైక్యత స్ఫూర్తిని ప్రతిబింబించే రన్ ఫర్ యూనిటి కార్యక్రమంలో భాగంగా 2కే రన్ కార్యక్రమాన్ని ఉదయం 7గంటలకు మండల కేంద్రంలో అంబెడ్కర్ చౌరస్తా నుండి జగదేవ్ పేట క్రాస్ రోడ్డు వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ ఐ ఉమాసాగర్ స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,గుండాటి సందీప్ రెడ్డి,బందెల ఉదయ్ గౌడ్,మెరుగు నరేష్ గౌడ్,బోడకుంటి రమేష్,మూగల సంతోష్,పంబల సతీష్, నక్క సురేష్, గుమ్ముల అజయ్, యువకులు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మొంథా బీభత్సం విద్యుత్ శాఖకు భారీ నష్టం!



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31**

మొంథా తుఫాన్ ప్రభావంతో TGNPDCLకు భారీ నష్టం జరిగింది. ఈదురు గాలులు, వర్షాలతో చెట్లు కూలి విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. సంస్థ పరిధిలో 428 స్తంభాలు, 218 ట్రాన్స్ ఫార్మర్లు, 8 సబ్‌స్టేషన్లు ప్రభావితమయ్యాయి. 172 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 342 స్తంభాలు, 205 ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. హనుమకొండలో 164 స్తంభాలు, వరంగల్లో 86 ట్రాన్స్ ఫార్మర్లు రిపేర్కు వచ్చాయి.

## మొంథా తుఫానుకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**– కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు**

**కోదాడ: అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**



మొంథా తుఫాన్ కారణంగా ఆర్థికంగా నష్టపోయిన రైతులను ఎకరానికి 50, వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంత రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని ఉన్న గ్రామాల తుఫాన్ కారణంగా వరి పంటతో, పాటు ఇతర పంటలు నీట మునిగి కిందపడిపోయి పొలాలలో నీళ్లు నిలవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని వారందరినీ ప్రభుత్వం ఆదుకొని ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం రైతుల దయనీయ పరిస్తితిని అర్ధం చేసుకొని రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని తెలిపారు. రైతు ఆరు కాలం పంటను పండించి కోసుకునే సమయానికి ఈ తుపాను వచ్చి రైతులను ఆర్థికంగా కుంగదీసిందని అన్నారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

## కేయూ డిగ్రీ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31**

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ విద్యార్థులకు శుభవార్త. బీఏ,బీకాం,బీబీఏ, బీఎస్సీ, బీ వొకేషనల్, బీసీఏ, బీహెచ్ఎం సిటీ కోర్సుల 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షల ఫీజు చెల్లింపున కు గడువును రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 3 వరకు పొడిగించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి కె. రాజేందర్, అదనపు నియంత్రణాధికారి వెంకటయ్య తెలిపారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

**– ఆత్మకూరులో నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**ఆత్మకూర్ :అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక):**

భారత తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించిందని , పేదల కోసం గరీబ్ హఠావో అనే నినాదంతో ఎన్నో సంస్కరణలు చేపట్టి పేదలకు న్యాయం చేసిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి,మండల వర్కింగ్ అధ్యక్షులు పరికీరాల వాసు, బరుపట్ల కిరీటి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల కార్యదర్శులు మంతుర్తి రవి, వడ్డేపల్లి ప్రసాద్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్ర శివారెడ్డి ఓబిసి కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, సీనియర్ నాయకులు ఉప్పల సుదర్శన్, సంగేమహేందర్, జన్ను సాంబయ్య, మనగాని తిరుపతి, కోలరంపాల్ ,గంగినేని సతీష్, ఇంద్రారెడ్డి , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొలి జాతర పనులను పరిశీలించిన మంజీ నాయక్

**మఠంపల్లి, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)**



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండా లో మూడు సంవత్సరాలకు ఒక సారి జరుపుకుంటున్న శ్రీశ్రీ దుప్పల గట్టు బంగారు మైసమ్మ తల్లి జాతర నవంబర్ 15,16,17 తారీకుల్లో జరపానుండగా పొలి జాతర పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీనాయక్ శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోత్ బాబు నాయక్‌తో పాటు తండా మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, తండా పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం సందర్బంగా వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ

**మఠంపల్లి, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)**



పోలీస్ అమరవీరుల సంస్మరణవారోత్సవాలు అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు జాతీయ సమైక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31 వరకు నిర్వహించడం జరిగినది. సూర్యాపేట జిల్లా పోలీసు ఆధ్వర్యంలో మఠంపల్లి మండల కేంద్రంలో భారత్ పెట్రోలియం బంక్ దగ్గరనుంచి జాన్ పహాడ్ రోడ్‌లో ఉన్నటువంటి ప్రభుత్వ మోడల్ స్కూల్ వరకు నిర్వహించిన 2 కే రన్ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్సై పెద్దపంగు బాబు 200మందికి పైగా స్థానిక పౌరులు, విద్యార్థులు యువత పాల్గొన్నారు. దేశ ఐక్యత, దేశ సమగ్రత, దేశ అంతర్గత భద్రత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంకల్పంతో భారతదేశాన్ని ఏకీకృతం చేశారు. యువత విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉంటూ దృఢమైన, ఐకమత్యమైన భారతదేశ నిర్మాణంలో బాగస్వామ్యమై మహానుభావులకు ఘన నివాళులు అర్పించాలి. భారతీయ సంస్కృతి సర్వమత సమ్మేళనం కుల మత ప్రాంతీయ భేదాలు ఎప్పటికీ మన మధ్య రావద్దని మనమంతా ఒక్కటే మనమంతా భారతీయులం అని, ఈ విషయాన్ని ఎప్పటికీ మరవద్దు అని మఠంపల్లి ఎస్సై పెద్దపంగు బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా పోలీస్ స్టేషన్ సిబ్బంది గుండు అంజయ్య గౌడ్, ఎరగాని రామయ్య గౌడ్, ముతినేని కృష్ణ, రామాంజనేయులు, పంగ రవి, వివేక్, లక్ష్మణ్,రవీందర్, లింగరాజు, సైదులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి మృతి బాధాకరం

**– కార్యకర్త మృతుని కుటుంబానికి 5000 రూ ఆర్థిక సహాయం.**

**– బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్**

**అనంతగిరి : అక్టోబర్ 31 ( తెలంగాణ పత్రిక )**



బిజెపి పార్టీ కార్యకర్త మృతి బాధాకరమని శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి అకాల మరణం పై పార్టీ నాయకులు కుటుంబానికి పరామర్శించి ఈ సందర్భంగా కార్యకర్త మృతుడు రామస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ ఆదేశానుసారం మృతుని కుటుంబానికి ఆర్థికంగా 5000, రూపాయలను అంజి యాదవ్ సోదరుడు బిజెపి పార్టీ నాయకులు వెంకటేష్ బాబు చేతుల మీదగా నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మృతుడు రామస్వామి కుటుంబానికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ తరపున రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కట్టుకోజు నాగేంద్ర చారి, నాయకులు సుంకర లింగారెడ్డి, పోతునూరు లింగయ్య, కంటూ వీరబాబు, బిజీగా రాంబాబు, సూదుల కరుణాకర్, కొరివి వీరబాబు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి అల్లూరి రామరాజు

**కూకట్‌పల్లి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**



భారత జాతీయ సమైక్యత, సమగ్రతలను పరిరక్షించేందుకై స్వాతంత్ర సమరయోధులు, కేంద్ర మాజీ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రామరాజు పార్టీ నాయకులతో కలసి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, ఉక్కుమనిషి పటేల్ అనేక రాజ్యాలను ఏకం చేసి అఖండ భారత్ గా దేశాన్ని తీర్చిదిద్దారని సేవలను కొనియాడారు. పటేల్ స్ఫూర్తితో ప్రధాని నరేంద్రమోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. యువత పటేల్ ఆశయ సాధనకు పాటుపడాలని రామరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మనిభూషణ్ చారి, సీనియర్ నాయకులు డి.నర్సింగ్ రావుతోపాటు పలువురు పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటా

**– మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**ఆత్మకూర్: అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక):**





ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన కొనకటి చందర్ రావు,సామల లక్ష్మి కుటుంబాలను శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యే తోపాటు పరామర్శించిన వారిలో బొల్లోజు కుమారస్వామి, రవి యాదవ్, కాంతల కేశవరెడ్డి, సాహెూరే రాజేశ్వర రావు, కూస కుమారస్వామి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్దిపేట దళిత మహిళ పై అత్యాచార నిందితుడి అరెస్ట్

**– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి, అక్టోబర్ 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



విచారణలో అత్యాచారం చేసిన వ్యక్తి బీహార్కు చెందిన రాహుల్ కుమార్గా గుర్తించారు. అయితే అతని ఫ్యామిలీ పంజాబ్ షిఫ్ట్ అయినట్టు తెలుసు కున్నారు. అత్యాచారం అనంతరం నిందితుడు పరారీ లో ఉన్నాడు. అతడి ఆచూకీ కోసం కామారెడ్డి రూరల్, ఎల్లారెడ్డి, సీసీఎస్ సీఐలు, మాచారెడ్డి, దేవునిపల్లి, గాంధారి ఎస్సైలతో ఏడు బృందాలను ఏర్పాటు చేసి ఈ బృందాలను బీహార్, పంజాబ్, మహారాష్ట్రకు పంపించారు. నిందితుడు రాహుల్ మహారాష్ట్రలోని గొండియా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు గురువారం దొరికాడు. అక్కడ మేజిస్ట్రేట్ ముందు అతడిని హాజరు పరిచి ఇక్కడకు తీసుకువచ్చారు.

**ముసుగు వేసుకుని తిరిగిన నిందితుడు**

మహిళపై అత్యాచారం అనంతరం గ్రామస్థులో లేదా ఇతరులో వెంటనే పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నా చేయలేదని ఎస్పీ అన్నారు. ఫిర్యాదు ఆలస్యంగా రావడంతో నిందితుడు పారిపోయాడని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిందితుడు రాహుల్ మహారాష్ట్రలో ఉన్నాడని తెలుసుకున్న అనంతరం అతడి కోసం పోలీసులు గాలించార న్నారు. ఈ క్రమంలో నిందితుడు రాహుల్ పోలీసులకు దొరకకుండా ముఖం పై శాలువా కప్పుకుని తిరుగుతున్నాడని వివరించారు. పేరు తప్ప ఏ వివరాలు లేని నిందితుడిని పట్టుకోవడం కష్టమైనా పోలీసులు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారని వివరించారు.

**వలస కార్మికుల డేటా సేకరిస్తాం**

మహిళపై అత్యాచారం ఘటన తర్వాత వలస కూలీల వివరాలపై రాష్ట్రస్థాయిలో చర్చ వచ్చిందని ఎస్పీ తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వలస వచ్చి పని చేస్తున్న వారి పూర్తి వివరాలు సంబందిత కాంట్రాక్టర్ వద్ద ఉంచాలన్నారు. ఫరీద్ పేట రైస్ మిల్లులో పనిచేసే రాహుల్ పేరు, ఊరు తప్ప ఇతర ఏ వివరాలు రైస్ మిల్లు యాజమాన్యం వద్ద లేవని వివరించారు. ప్రస్తుతం వారి డేటా సేకరించడం కోసం ఫార్మాట్ తయారు చేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2 కె రన్

**భిక్నూర్, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**



బిక్నూర్ మండల కేంద్రంలో దేశసమైక్యత,సమగ్రతకు ప్రతీక అయిన, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని,భిక్నూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల యువకులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని, సిఐ, సంపత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, టీజీవిపి మండల అధ్యక్షులు దేవుని భరత్ రాజ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డే పెద్ద సాయిలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత

– బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో.....

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.

పోతంగల్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మంజలి వడ్డే పెద్ద సాయిలు ఇటీవల గత కొన్ని రోజుల క్రితం మరణించారు. వారి కుటుంబ సభ్యులకు మండల బిజెపి నాయకులు పరామర్శించి, సానుభూతి తెలిపారు. పెద్ద సాయిలు కుటుంబ సభ్యులకు కోనేరు శశాంక్ ట్రస్ట్ సభ్యులు,



మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటారని భరోసా కల్పించారు. బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ తరుపున 5000 రూపాయలు వడ్డే పెద్ద సాయిలు భార్యకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు మర్కోలి ప్రకాష్ పటేల్ పబ్బ శేఖర్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఓమన పటేల్ కన్నా లక్ష్మణ్ పటేల్ బస్వంతరావు సీనియర్ నాయకులు నవీన్ వడ్డే హనుమంతు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా ఏఐటియూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం

– కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ యూనియన్.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.

కోటగిరి మండల కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో ఘనంగా 106వ. ఏఐటీయూసీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ నాయకులు నల్ల గంగాధర్ ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమం సందర్భం గా ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం



కార్మికులపై అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందన్నారు. భారతదేశంలోనే అతి పెద్దసంఘంగా గుర్తింపు ఉన్న ఏఐటీయూసీ యూనియన్ అని పేర్కొన్నారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ తదితర చట్టాలు వచ్చాయని కార్మికుల కోసం కర్షకుల కోసం నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ప్రసాద్ నీలి శంకర్ రాజు హన్మాండ్లు పోతన్న రాజు దత్తు సాయిలు మక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

– అందరికి జాతీయ ఐక్యతా దినోత్సవ శుభాకాంక్షలు రవికుమార్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.

భారతదేశంలోని సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చిన ధీశాలి మన సర్దార్ వల్లభాయ్ పటేల్, అందరూ ఒక్కటై కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి మన ఐక్యతను చాటుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో నిజమైన మార్పుకు నాంది పలకాలని పిలునిచ్చిన. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈరోజు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్, రాకేష్ వసంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ కాలనీలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి తదనంతరం నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి



పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు, బ్రిటిష్ వారు మన దేశాన్ని విభజించి పాలించే సమయంలో దేశంలో ని 565 సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చిన ధీశాలి, మహానాయకుడనీ, అలాగే మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా నిజాం నవాబులు హైద్రాబాద్ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ పాలిస్తున్న సమయంలో పటేల్ నేతృత్వంలో 1948లో స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు అని కొనియాడారు, రాజులను కాకుండా రాజ్యాలను అంతం చేసిన నాయకుడని,



ఐక్యతకు చిరునామా అని , క్లిష్ట సమయాల్లో కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో, ధైర్యంగా ఎదుర్కోవడం లో మన భావితరాలకు స్ఫూర్తి అనిఅన్నారు.ఇదే స్ఫూర్తితో ఈ ఉపన్నికల్లో అందరూ ఒక్కటై కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించి ఐక్యతను చాటుకుంటూ మార్పుకు నాంది పలకాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి గౌడ్, వరలక్ష్మి ,చంద్రకళ, నాగరాజు సుమలత, స్వామి, సంజీవ్, నరేందర్ యాదవ్, నిఖిల్, రాజు ,దుర్గారావు, లక్ష్మణ్,గణేష్ ,శ్రీనివాస్,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.

ఈరోజు ఉదయము శేరిలింగంపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రక్కన గల భవిత కేంద్రంనందు వల్లభాయ్ పటేల్ జయంతి మరియు ఇందిరాగాంధీగారి వర్ధంతి కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటయ్య గారు విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, ఎరేజర్లు, బిస్కెట్లు, పాప్ కార్న్ ప్యాకెట్లు మొదలగునవి పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ "వల్లభాయ్ పటేల్ న్యాయవాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మరియు ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టిన మహోన్నతుడు అని కొనియాడారు. ఆయన భారత రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారు. ప్రాథమిక హక్కుల కమిటీకి ఛైర్మెన్ గా కూడా వ్యవహరించారు. వారిని మహాత్మాగాంధీ సర్దార్ అనే బిరుదుతో సత్కరించారు. ఆయన స్వాతంత్ర్యానంతరం 500లకు పైగా స్వదేశీ సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో విలీనం



కావడానికి కీలక పాత్ర పోషించారు. అలాగే జనాఘడ్, హైదరాబాదు లాంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన ఘనత వారిదే అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా మరియు కేంద్ర హోం శాఖామాత్యులుగా ఈ దేశానికి విశేషమైన సేవలు అందించారు. ఆయనను ఆధునిక అఖిల భారత సర్వీసుల స్థాపకుడిగా పిలుస్తారు. ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించడంతో పాటు ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నారు. పేదల పెన్నిధి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతియైన శ్రీమతి ఇందిరా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా మరియు అలీన దేశాల అధ్యక్షురాలిగా ఈ దేశానికి మరియు అలీన దేశాలకు విశేషమైన సేవలు అందించారు అని కొనియాడారు. ఆవిడ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాజభరణాలు రద్దుతో పాటు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. ఆవిడ మన దేశం రక్షణరంగంలో పటిష్టత పొందడం కొరకు అణుపరీక్షలు నిర్వహించడాన్ని ప్రోత్సహించారు. ఆవిడ ఉగ్రవాదాన్ని, వేర్పాటువాదాన్ని కఠినంగా అణచి వేశారు. పూర్వపు తూర్పు పాకిస్తాన్ నేటి బంగ్లాదేశ్ ఏర్పడటానికి కారకులయ్యారు. పేదల సంక్షేమానికి 'గరీబీ హటావో' నినాదంతో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ఈ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ధీరవనిత అని కొనియాడారు. ఆవిడ మన దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి. ఆవిడ ఉక్కుమహిళగా పేరుగాంచారు. ప్రపంచంలోనే ద్వితీయ మహిళా ప్రధానమంత్రిగా ఖ్యాతి గడించారు. ఆవిడ ప్రపంచస్థాయిలో శక్తివంతమైన నాయకురాలిగా పేరుగాంచారు. పటేల్ మరియు ఇందిరాగాంధీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ధైర్యముగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి తెలిపారు. ఈ సందర్భంగా అందరిచేత ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, కృష్ణ మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో గాలికుంటు టీకాలు పంపిణి.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.

కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేశారు. టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సందర్శించారు. ఆయన ఈ కార్యక్రమం సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ....వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతపై రైతులకు పలు సూచనలను సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ సిబ్బంది సుధీర్ గౌడ్ గోపాలమిత్ర రియాజ్ రాములు పశుమిత్ర రాజేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బిక్కనూరులో 2 కె రన్.



భిక్నూర్, అక్టోబర్ 31,(తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లాబిక్నూర్ మండల కేంద్రంలో దేశ సమైక్యత,సమగ్రతకు ప్రతీక అయిన, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని,భిక్నూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల యువకులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ని మండల సి ఐ సంపత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎస్ సై, ఆంజనేయులు పోలీస్ సిబ్బంది జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, టీజీవిపి మండల అధ్యక్షులు దేవుని భరత్ రాజ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకం పై గ్రామ సభ



మఠంపల్లి, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం పై తండా లో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకం పై స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి పొట్టే పంగు మట్టయ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ నరసింహారావు మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతిఒక్కరు కె వై సి చేయించుకోవలన్నారు.

# బిఎస్పీ. పార్టీ లో భారీగా చేరికలు



తెలంగాణ దినపత్రిక : అక్టోబర్. 31

బోధన్ నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు దాడి రమేష్ ఆధ్వర్యంలో బోధన్ మండలం అందాపూర్ గ్రామానికి మైనారిటీ నేత షేక్ ఇస్మాయిల్ తో పాటు మైనారిటీ, బీసీ, ఎస్సి కి చెందిన సుమారు 20 మంది నాయకులు శుక్రవారం రోజున బిఎస్పీ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన వారికీ బిఎస్పీ స్టేట్ లీడర్ నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు సింగడే పాండు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బిఎస్పీ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ల హక్కుల కోసం చేస్తున్నటువంటి కార్యక్రమల పట్ల ఆకార్షితులై పార్టీ లో చేరినట్లు తెలిపారు. పార్టీ చేరిక కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్, బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, పట్టణ అధ్యక్షులు షేక్ మహ్మద్, బాన్స్వాడ అసెంబ్లీ ఇంచార్జి శ్యామ్, సాలూర అధ్యక్షులు జ్ఞానేశ్వర్, బిఎస్పీ నేతలు నరేష్, సుభాష్,మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట పోలీసుల ఆధ్వర్యంలో టూ కే రన్



సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31, తెలంగాణ పత్రిక

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భారతదేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ తో పాటు వివిధ పార్టీల నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్య సేవలు



మఠంపల్లి, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శుక్రవారం శ్రీ స్వామివారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి.కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం అన్నదానంలో 152 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## జహీరాబాద్‌లో (ఎక్కేలి) రాష్ట్రీయ ఏక్తా దివాస్ సందర్భంగా రన్ ఫర్ యూనిటి




జహీరాబాద్ నియోజకవర్గం, తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 31,

జహీరాబాద్‌లో జరిగిన రాష్ట్రీయ ఎక్త్ దివాస్ సందర్భంగా రూరల్ మరియు టూ టౌన్ పరిధి లో సీఐ శివలింగం గారు, ఎస్ఐ వినయ్ కుమార్ గారు మరియు ఎస్ఐ కాశీనాథ్ గారు, మరియు పోలీసు యంత్రాంగం మరియు ప్రజలు, పిల్లలు, యువత అందరూ పాల్గొని రన్ ఫర్ యూనిటీ లో పాల్గొని సీఐ శివలింగం పచ్చ జెండా ఊపి ఈ కార్యక్రమం ప్రారంభించారు. తదనంతరం సీఐ శివలింగం మాట్లాడుతూ యూవత ఎప్పుడు దేశ రక్షణ లో ముందు ఉండి తీసుకెళ్లాలి అని అయన ఇట్టి కార్యక్రమంలో మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవంను, భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబరు 31న జరుపుకోవాలని భారత ప్రభుత్వం గుర్తించి 24-10-2014న ప్రకటించింది. ఈ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర, జిల్లా అన్ని స్థాయిల్లో కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని, ప్రజా సంబంధ కార్యాలయాల్లో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞను చేయించాలని, దేశ సార్వభౌమత్వం, ఐక్యతను పెంపొందించడానికి యువతను ప్రతిజ్ఞ చేయించి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## మొంథా తుఫాన్‌తో రైతన్నకు కష్టాలు

- పంట నష్టాలపై క్షేత్రస్థాయి సర్వేలు చేపట్టాలని రైతన్నల ఆవేదన





గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 31

రాజన్న సిరిసిల్ల జిల్లా మండల వ్యాప్తంగా గత రెండు రోజుల క్రితం కురిసిన మొంథా తుఫాన్ భారీ వర్షాలకు పంట పొలాలు నీటితో మునిగి పోవడంతో అన్నదాతలు అతలాకూతులమయ్యారు. చేతికొచ్చిన వరి పొలాలు భారీ వరద ప్రవాహానికి పైరు పూర్తిగా నేలకు ఒరిగింది. గురువారం ఉదయం నుండి వరద ప్రవాహం పెరిగిపోయి లోతట్టు ప్రాంతాలు, చెరువులు కుంటలు నిండుకుండ తలపిస్తున్నాయి మండల వ్యాప్తంగా వ్యవసాధికారులు పారదర్శకంగా క్షేత్ర స్థాయిలో వరి పంటల పై సర్వే చేసి రైతులను ఆదుకోవాలనీ రైతు సోదరులు కోరుతున్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

- సి ఐ చరమంద రాజు, ఎస్ ఐ మోహన్ బాబు ఆధ్వర్యంలో
- అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణవారోత్సవా వేడుకలు

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31





సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఉక్కుమాన్) 150 జయంతి నిర్వహించారు. సి ఐ చరమంద రాజు, ఎస్ ఐ మోహన్ బాబు ఆధ్వర్యంలో అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణవారోత్సవా భాగంగా జాతీయ సమైక్య రోజును జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ కలెక్టర్ శ్రీనివాసులు, అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి,హాజరై పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి, ఇందిరా చౌక్ అడ్డ రోడ్డు వరకు 400మంది విద్యార్థులు పుర ప్రముఖులు అధికారులతో కలిసి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంటే ఉక్కుమనిషి అన్నారు బ్రిటిష్ ప్రభుత్వం పై పోరాడి భారతదేశ భిన్నత్వంలో ఏకత్వమని కుల మతలకు అతీతంగా పోరాడి నాడు అందరం కలిసి ఉన్నామంటే ఆయన దీనికి కారణము అన్నారు దేశమును విడదీయకుండా ఒకటిగా చేసిన మహానుభావుడు అని కొనియాడారు, రన్ ఫర్ యూనిటీ సర్దార్ 150 సందర్భంగా అక్టోబర్ 31న ఆయన జయంతిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను సాధనాలకు కృషి చెయ్యాలన్నారు కార్యక్రమంలో పాల్గొనిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లావణ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపాలిటీ పోలీసు ఇన్స్పెక్టర్ అశోక్, పోలీస్, మరియు రెవెన్యూ, మున్సిపాలిటీ, ఎంపీడీవో సిబ్బంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరగాంధీ వర్ధంతి వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



ఉప్పల్ లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాఫిక్ కంది ఆగి రెడ్డి బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి బజారు జగన్నాథ్ తెలకల మోహన్ రెడ్డి లూకాస్ ఈగ అంజయ్య కొంపల్లి బాలరాజ్ ఆకిటి ఆగం రెడ్డి జలీల్ పాష హబ్సిగూడ రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్ విజయ్ కుమార్ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి తుమ్మల దేవి రెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్ గరిక సుధాకర్ విఠల్ నాయక్ ఖాజా భాయ్ ప్యాట మురళి ముదిరాజ్ బొక్క సురేష్ బొట్టు రాజేష్ శ్రీనివాస్ రెడ్డి సుంకు శేఖర్ రెడ్డి అలుగుల అనీల్ సల్ల ప్రభాకర్ రెడ్డి మంద మురళీ కృష్ణ రెడ్డి శ్రీహరి పూజారి హనుమంతు మాశెట్టి రాఘవేంద్ర, సుమన్ కృష్ణారెడ్డి కుమార్ జనగాం రామకృష్ణ నవీన్ యాదవ్ కుమార్ భాస్కర్ రెడ్డి సుధాకర్ డేవిడ్ బోడిగే మల్లేష్ తుమ్మల రాజేందర్ రెడ్డి,అన్వార్ పాషా ఆఫ్జాల్ భాయ్ రాజన్న రాజి రెడ్డి సందీప్ భాస్కర్ సాగ శ్రీధర్ నాగేశ్వర్ రావు సుధాకర్ ముత్యాల బాబు అలీమ్ మిట్టు నాగమల్లయ్య కాశీం సంధ్యా రాణి గాయత్రి శోభ, సత్తన్న, భాస్కర్,షాగా శ్రీధర్, కాశమల్ల శంకర్, అశోక్, చింటూ. ప్రశాంత్ రెడ్డి, వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర ప్రసాద్ ,అజీజుద్దీన్ సాయికుమార్ ,బాబురావు సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్ ,అస్లం, ముక్తార్ సుభారెడ్డి, రాజేందర్ రెడ్డి, కుమార్, రాధాకృష్ణ, కిరణ్ ,శంకర్ తూర్పాటి జంగయ్య ,జగదీష్, శ్రవణ్ కుమార్ ట్రైల శ్రీను, బాలాజీ రాము గౌడ్ ,పల్లె రమేష్ ,రామ గౌడ్, శేఖర్ పిట్టల సాయిలు , గీత ,విజయ ,శోభ ,బండారి జ్యోతి,జంగయ్య, శ్రవణ్, జగదీశ్, సోను, కిరణ్, సాయిలు, రాముగౌడ సురేందర్, శేఖర్, తుంగ తిరుపతి, సంతోష్ రెడ్డి, క్రాంతి కిషోర్ రావేందర్ రెడ్డి,డివిజన్ యూత్, కాంగ్రెస్ ఎన్ ఎస్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ ఎస్ సి .సెల్ ,బి.సి.సెల్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీ

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 31, తెలంగాణ పత్రిక



భారతదేశ ఉక్కు మనిషి స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీ ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్ నుండి పాత బస్టాండ్ సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడారు.దేశ సమగ్రత, ఐక్యత విలువలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సర్దార్ పటేల్ కృషి మరువలేనిదని గోపి అన్నారు. భారత దేశాన్ని ఏకీకృతం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని, దేశ నిర్మాణంలో పటేల్ పాత్రను ముఖ్యంగా 500కు పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన అద్భుతమైన చాకచక్యాన్ని గుర్తు చేసుకోవడం గర్వకారణంమన్నారు. అప్పటి నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో అంతర్భాగం చేయడానికి ఆయన చేపట్టిన చారిత్రక చర్య ఆపరేషన్ పోలో నేటి తరాలు తెలుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యత ర్యాలీ ద్వారా పటేల్ సేవలకు నివాళులర్పించిన ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఐరన్ మ్యాన్ గా పటేల్ తీసుకున్న చొరవ నేటి భారతదేశానికి ప్రతిరూపమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు వివిధ మోర్చల నాయకులు మరియు వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సోమ నరసమ్మ ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలి

- తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ వేధింపులు తాళలేక మహిల ఉరివేసుకుని ఆత్మహత్య
- బంగారం దొంగతనం చేసిందని సోమనర్సమ్మను (50) పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి వేధింపులు

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31




తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ వేధింపులకు తాళలేక ఓ మహిళ మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. మృతురాలి కుమార్తెలు, కుమారుడు సరిత, అనిత, మహేష్ లు తెలిపిన వివరాల ప్రకారం. గత 15 రోజుల క్రితం తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన సోమ నర్సమ్మ (50) బావ మల్లయ్య ఇంటిలో బంగారం పోయిందనే నెపంతో సోమ నర్సమ్మ పై తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో వెంపటి గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు, మల్లయ్య కలిసి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి పలుమార్లు ఫిర్యాదు చేయగా, గురువారం రాత్రి 8 గంటల వరకు తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో సోమనర్సమ్మను ఉంచారు. తుంగతుర్తి ఎస్సై క్రాంతికుమార్ కనీసం మహిల అని కూడా చూడకుండా, వేధింపులకు గురిచేసి, నిన్ను జైలుకు పంపుతాం, నీవే దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని నీ ఫింగర్ ప్రింట్స్ ఉన్నాయని కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేశారన్నారు. దీనితో ఆవేదనకు గురైన సోమ నర్సమ్మ రాత్రికి రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. జరిగిన సంఘటన పై ఎస్ఐ ని వివరణ అడగగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. సోమనర్సమ్మ మృతిపై పూర్తిస్థాయి నిర్లక్ష్యం వహించిన ఎస్సై క్రాంతి కుమార్ పై పోలీస్ ఉన్నత అధికారులు, జిల్లా పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉచిత గాలికుంటు టీకాల పశువులకు వేయించడం మంచిది

- పశువైద్యాధికారి గోవింద్ నాయక్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 31:-



ఇచ్చోడ మండలంలోని నవేగాం గ్రామంలో గల గేదెలు మరియు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడంతో పాటు మరియు పశువులకు ఆధార్ చెవి పోగులను కూడా వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పశు సహాయకురాలు సంధ్యతో పాటు పశు వైద్య సిబ్బంది రమేష్, శేఖర్, శ్రీనివాస్, గంగయ్యతో పాటు పాడి రైతులు కూడా పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం అద్భుత విజయం ప్రజల్లో జాతీయ ఐక్యతా స్ఫూర్తి

**కరీంనగర్ టౌన్,అక్టోబర్31(తెలంగాణ పత్రిక)**

భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం విజయవంతమైంది. జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సీపీ శ్రీ గౌష్ ఆలం మాట్లాడుతూ, భారతదేశాన్ని సంఘటితం




చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని సీపీ కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని సీపీ పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశ భక్తి వెల్లివిరిశాయని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసు అధికారులు, వివిధ కళాశాల విద్యార్థులు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నకోడూరులో ఇందిరాగాంధీ వర్ధంతి



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):**

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి చిన్న కోడూరు మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంకర్ మధు మాట్లాడుతూ భారతదేశ మొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి తాను చేసిన సేవలను కొనియాడారు. తన జీవితాంతం ప్రజల బాగు కోసం పాటుపడిన గొప్ప నాయకురాలు అని అన్నారు. దేశం కోసం ఆమె చేసిన కృషి మరిచిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్లె రాజు, సేవాదళ్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు అరకుల శ్రీకాంత్, సేవాదళ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోనేటి కర్ణాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బంక చిరంజీవి, వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి మహేష్, మండల సీనియర్ నాయకులు దానబోయిన శంకర్, బాసంపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15,16,17 తేదీలలో శ్రీ శ్రీ దుప్పల గట్టు బంగారు మైసమ్మ జాతర

**– పనులను పరిశీలించిన భూక్యా మంజీ నాయక్**

**మఠంపల్లి,అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని శతాబ్దాల చరిత్ర కలిగిన మంచ్యతండా గ్రామ శ్రీ శ్రీ దుప్పలగట్టు బంగారు మైసమ్మ తల్లి జాతర నవంబర్ 15, 16, 17 తేదీలలో జరపాలని గ్రామ పెద్దలు నిర్ణయించుకున్నారు.అందులో భాగంగా నవంబర్ ఒకటో తారీకు నుండే మంచ్యతండా గ్రామంలో పెద్దపోలి జాతర సంబరాలు మొదలుకానున్నాయి. నవంబర్ 1 తేదీన అమ్మవారి నూతన విగ్రహానికి ప్రాణ ప్రతిష్టాపన అయ్యగార్ల చేతుల మీదుగా మంచ్యతండ ప్రజల సమక్షంలో జరగనుంది 16



రోజుల తర్వాత పెద్దపోలి జాతరను మంచ్యతండ పరిసర ప్రాంత ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. అమ్మవారి జాతర గట్టు మీద జరుపుకుంటారు.కాబట్టి జాతరను దృష్టిలో పెట్టుకొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ గట్టు మీద పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచులు,యువజన నాయకులు యువకులు పాల్గొనడం జరిగింది. మంచ్యతండ గ్రామంలో ప్రతి 3 సవంత్సరాలకు ఘనంగా జరుపుకునే పండుగకు మంచ్యతండ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు భారీగా వచ్చి పండుగలో పాల్గొనాలని మంచ్యతండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాళోతు నాగ నాయక్ కోరారు.

# గణపవరంలో ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి వేడుకలు.



**కోదాడ అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**

41వ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జాబిశెట్టి నాగ ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన కోటయ్య, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎ.లక్ష్మయ్య, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, పి.సత్యం, గోపిరెడ్డి, బుచ్చాలు, రంజిత్, సత్యం, సైదులు, వీరయ్య, గురవయ్య, కే.నాగరాజు, బంగారయ్య, జనార్ధన్,ఏ.నాగేశ్వరరావు, శ్రీను, జానీ మియా, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పోలీస్ కస్టడీ నుండి నిందితుడు పరార్

**– ఇందిరమ్మ లబ్ధిదారుని చేతులు కట్టి దౌర్జన్యానికి పాల్పడ్డ కేసులో పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడు జంప్**

**– బోథ్ నియోజకవర్గం లో కలకలం రేపింది.**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి–తెలంగాణ పత్రిక–అక్టోబర్ :–**

ఆదిలాబాద్ జిల్లాబోథ్ నియోజకవర్గంలో నూతన మండలం సోనాల లోని కౌట కె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ ( గుత్తేదార్ ) సత్యనారాయణ లబ్ధిదారు దీక్ష భర్త మారుతిని రెండు రోజుల క్రితం సోనాల మండల కేంద్రం నడి రోడ్డు పై చేతులు కట్టేసినా ఘటన అలజడి రేపింది. అయితే ఇందిరమ్మ లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో నగదు పడ్డ సొమ్మును గుత్తేదారుకు ఇవ్వకపోవడంతో గుత్తేదారు సత్యనారాయణ కోపంతో రగిలిపోయి నన్ను ఎన్ని రోజుల నుంచి తిప్పిస్తావురా అంటూ ఇవాళ రేపు మాపూ.. అంటూ




లబ్ధిదారుని చేతులు కట్టేసిన కొట్టాడని స్థానికులు తెలిపారు. ఈ విషయం ఆ నోట ఈ నోట జిల్లా కలెక్టర్ రాజార్షి షా వరకు చేరడంతో.. ఆయన సీరియస్‌గా స్పందించారు. ఆ కాంట్రాక్టర్ సత్యనారాయణ పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే గుత్తేదారును బ్లాక్ లిస్టులో పెట్టారు. బోథ్ ఎస్ ఐ పోలీసులు కేసు నమోదు చేసి సత్యనారాయణను అరెస్టు చేసి కస్టడీలో ఉంచారు. కస్టడీలో ఉండగానే రాత్రి భోజనం



భుజించిన తర్వాత మూత్ర విసర్జనకు వెళ్లి వస్తానని చెప్పి పోలీస్ స్టేషన్ వెనుక నుండి పరారయ్యాడు. ఈ విషయం పై ఎస్సై శ్రీ సాయిని వివరములు కోరగాఆయన తెలిపిన వివరాల ప్రకారం. నిందితుడు మహారాష్ట్ర వైపు పారిపోయినట్టు తెలుసుకొని పోలీసులు గాలిస్తున్నారు. కాగా పరారైన కాంట్రాక్టర్ సత్యనారాయణ పై గతంలో పలు ఫిర్యాదులు.. వచ్చాయని దళిత బస్తీ, దళిత బంధు పథకంలో దళారీ అవతారంలో లబ్ధిదారుల నుండి లక్షల డబ్బులు వసూలు చేయడం బాధితులు ఫిర్యాదు చేయడం అప్పట్లో కలకలం రేపింది. నిందితుడు పరారైన విషయం వాస్తవమేనని, అన్నిచోట్ల గాలిస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు..

# మెంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**– రైతులందరికీ ఎకరానికి 50,000 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి**

**– తెలంగాణ రైతు సంఘం డిమాండ్**



**హుజురాబాద్ అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**

ఇల్లంధకుంట మండల లో వివిధ గ్రామాలలో పంట పొలాలను పరిశీలిస్తూ, నిన్న మొన్న మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరి పొలాలను పరిశీలిస్తున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతంగం ఆరుగాలం కష్టపడి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫానుల వల్ల నష్టపోయిన రైతాంగానికి భరోసాగా ఉండాల్సిన ప్రభుత్వం ఎకరానికి 10,000 ఇస్తామనడం సిగ్గుచేటు అని అన్నారు. ములిగేనకపై తాటి పండు పడే విధంగా ప్రభుత్వం విధానం ఉందనిన్నారు. ఇల్లంధకుంట మండలంలో అన్ని గ్రామాల్లో వరి, పత్తి, పంటలు చేతికొచ్చే దశలో మొత్తం పూర్తిగా దెబ్బతిన్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50,000 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతంగాని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఇల్లంధకుంట మండల కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, రైతులు చింతల కౌశిక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ముమ్మర ప్రచారం

**– ప్రచార జోరు పెంచిన స్వతంత్ర అభ్యర్థి సపవట్ సుమన్ నాయక్**

**మఠంపల్లి, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ గెలవాలని అజారుద్దీన్ మంత్రివర్గంలో తీసుకోవడం జరిగిందని స్వతంత్ర అభ్యర్థి సపావట్ సుమన్ నాయక్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో అబద్ధపు మాటలు చెప్పి మళ్లీ గెలవాలని ప్రయత్నం చేస్తుదని, ముస్లిమ్స్ ఓట్లు ఎక్కువ ఉన్నా



జూబ్లీహిల్స్ లో అజారుద్దీన్ మంత్రి పదవి ఇచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ 40 లక్షలు గల లంబాడాలకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడిస్తానని హెచ్చరించారు. లంబాడలకు మంత్రి పదవి ఇవ్వకుండా ఉత్తంకుమార్ రెడ్డి, జానారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పొందుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి తన కత్తెర గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి





**– ఇచ్చోడ సీఐ బండారి రాజు**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి–తెలంగాణ పత్రిక–అక్టోబర్ 31 :–**

భారత మాజీ హోంమంత్రి, దివంగత సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఇచ్చోడ మండల కేంద్రంలో సీఐ బండారి రాజు ఆధ్వర్యంలో నిర్మల్ బైపాస్ నుండి అదిలాబాద్ బైపాస్ వరకు ఇచ్చోడ గ్రామంలో నుండి 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, పోలీసు సిబ్బంది, పలు పాఠశాలల పి. ఈ టి లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఐక్యత దివస్ గురించి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు దేశానికి చేసిన సేవ గురించి నేటి యువత, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని... భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచి దేశానికి సేవ చేయాలని అలాగే క్రమశిక్షణతో ఎలాంటి దుర అలవాట్లు లేకుండా ఉన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని మీరే కాబోయే గొప్ప శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు, ఐపీఎస్లు, ఐఎఫ్ఎస్ లు,అని అన్నారు..

## సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏక్తా దివస్ కార్యక్రమం



సంగారెడ్డి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఏక్త దివాస్ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ పరపోశ్ పంకాజ్ పోలీసులతో మాట్లాడి ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏ రకంగా ఉండేవాడు మనం కూడా అదే రకంగా ఉండి సాధించుకునే ఎన్నో ఆశయాలను సాధించుకోవాలని ఎస్పీ తెలియజేశారు. ఎప్పుడైనా ధైరసాసాలకు వెనకాడ రాదని అందులో మన పోలీసు వ్యవస్థ ముందుండి నడిపిస్తూ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.

## తల్లాడ పట్టణం నందు ఇందిరా గాంధీ వర్ధంతి



తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31

స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందు గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఆధ్వర్యంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీమతి స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారతమాత సమైక్యత కోసం రక్తార్పణం చేసిన ధీర వనిత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ అని ఇందిరా గాంధీ అపూర్వ ధైర్యసహసాలు, అనితార సాధ్యమైన వ్యూహాలు దేశం కోసం ప్రజా త్యాగం చేసిన ధీరోదాత్త నాయకురాలుగా భారతదేశ చరిత్రలో నిలిచిపోయారని భారతదేశాన్ని నిత్య చైతన్య స్ఫూర్తి పదంలో ఉంచి గరీబి హటావో, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయం 20 సూత్రాల లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతి కోసం పాటుపడి హరిత విప్లవం, పేదరిక నిర్మూలకై కృషి చేసిన భారతదేశపు మొదటి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీని వారి వర్ధంతి సందర్భంగా వారి సేవలను గురించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారు అందరూ పాల్గొనడం జరిగింది.

## మన్నేపల్లి విజయలక్ష్మి ఉద్యోగ విరమణ అభినందన సభ




అక్టోబర్ 31 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం పెద్ద మునగాల ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మన్నేపల్లి విజయలక్ష్మి ఉద్యోగ విరమణ అభినందన సభను ప్రైమరీ స్కూల్ సిబ్బంది ఘనంగా పదవి విరమణ సన్మాన సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ పరికిపల్లి శ్రీను పాల్గొని పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి డి.అబ్రహం పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కే.సుధారాణి, ఎం.శాంత కుమారి, ఎస్.కె.జహీరాబీ, ఎస్.కె రంజాన్, ఎం రమేష్, సిహెచ్ వీరస్వామి, షేక్ సైదా, అచ్యుత్, మన్నెపల్లి అప్పారావు, పి.స్వప్న, ఏ. పుల్లా రావు, ఆర్.ఇంద్రజ తదితరులు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణంలో మజీద్ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప మాట్లాడుతూ, భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ అయ్యారని అలాగే ఆమె ప్రధానిగా ఉన్న కాలంలో గరీబ్ హటావో్ అనే నినాదంతో పేద ప్రజలకు కూడు గుడ్డ గూడు అందించాలని ఎంతో శ్రమ పడ్డారని అన్నారు.అలాగే బ్యాంకుల జాతీకరణ చేసిన ఘనత ఆమెకే దక్కిందని అంతేకాకుండా ముఖ్యంగా అలీన దేశాలకు అధ్యక్షురాలుగా పని చేసిన గొప్ప మహానీయురాలని అలాగే ఆమెను ఉక్కు మనిషిగా పిలిచేవారన్నారు. అదేవిధంగా వారి కుటుంబంలో రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ కొరకు ఎంతో కృషి చేస్తున్నారని ప్రస్తుతం రాహుల్ గాంధీ వారి అమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ భారత్ జూడో యాత్రతో మన దేశ ప్రజల ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకోవాలని ఆ యాత్రతో ఇప్పుడు బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న ఘనత దక్కిందన్నారు. అలాగే రాబోవు రోజుల్లో ఇందిరమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్, అమ్రేష్, సోనీ శ్రీకాంత్ ,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, గంగుల వెంకటేష్ ,తోట ఫణీంద్ర, భూపతి ,బి రాజయ్య గౌడ్, నక్క సంతోష్ ,అట్టే సమ్మయ్య, మైనార్టీ నాయకులు నదీమ్, హకీమ్, ఫిరోజ్ ఖాన్, ఇంతియాజ్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళి

**– ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్**

హుజురాబాద్ అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)



దివంగత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా, ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు. ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు.ప్రధానంగా ఆమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో్, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని అన్నారు. ఇందిరా గాంధీ నవంబర్ 19,1917 నుంచి అక్టోబర్ 31, 1984 వరకు భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధాన మంత్రిగా మన దేశానికి గొప్ప సేవలు అందించిన ఘనత ఆమెది అని తెలిపారు. ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రూకి మొదటి సారి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ప్రధాన మంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసింది. 1964 సంవత్సరములో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా దేశానికి సేవలు అందించిందని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు, ఆ మహా నాయకురాలి ఆదర్శంతో నేటి తరం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు,మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్,వంగ రామ కృష్ణ, అన్నం ప్రవీణ్ పెద్ది శివ కుమార్,దేవస్థానం డైరెక్టర్లు గుడిశాల పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# తరలిపోయిన ప్రతి కార్యాలయాన్ని వెనక్కి తీసుకొస్తాం

**– జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**

**– బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 31:-



బోథ్ నియోజకవర్గ కేంద్రం నుంచి తరలిపోయిన కార్యాలయాలను, విద్యాసంస్థలను తిరిగి తీసు కువస్తామని, సకల సౌకర్యాలతో నూతన భవనాలు నిర్మిస్తామని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్భోడ్డు గంగారెడ్డి తెలిపారు. పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయం,గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం నమూనా ఇందిరమ్మ ఇంటిలో కొనసాగుతాయని, త్వరలోనే ఉప కోశాధికారి కార్యాలయం (ఎస్ టీ ఓ) కార్యాలయానికి నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయానికి అద్దె భవనాన్ని వెతుకుతున్నామని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ ఏర్పటు చేస్తుంతుందని తెలిపారు. దీనికి సహకరిస్తున్న బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ అడే గజేందర్ కి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాబూరావు కి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, యువ నాయకులు అలపాటి అచ్యుతానంద రెడ్డి పాల్గొన్నారు.

## ఎక్త్ దివాస్‌లో భాగంగా రన్ ఫర్ యూనిటీ నిర్వయించిన చిరాగ్ పల్లి ఎస్.ఐ రాజేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 మొగుడంపల్లి మండల ప్రతినిధి,




సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భం గా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి మొదలు పెట్టి పడియల్ తాండ గ్రామం వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా స్థానిక మొగుడంపల్లి మండలంలోని చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వయించడం జరిగింది. 2కే రన్ లో భాగంగా మండలం లోని చుట్టూ పక్కల గ్రామంలోని గ్రామ ప్రజలు, యువత, మరియు పిల్లలు 2కే రన్ లో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసారు.తదనంతరం ఎస్ఐ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతు ఆధునిక భారత దేశ నిర్మాత అయిన ఉక్కు మనిషి భారత భూమిని గుర్తించి,పరిష్కరించడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని అలాంటి గొప్ప నాయకుడిని మనం అందరం ఆదర్శనంగా తీసుకోవాలని, ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) జరుపుకోవడానికి ప్రధాన కారణం భారతదేశపు మొదటి ఉప ప్రధానమంత్రి మరియు హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకోవడం. భారత రాజకీయ ఏకీకరణలో ఆయన చేసిన అపారమైన కృషిని గుర్తించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ప్రిన్సీ స్టేట్స్‌ను ఏకం చేయడం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 560కి పైగా స్వదేశీ సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. దీనివల్ల దేశ భౌగోళిక సమగ్రత, ఐక్యత సాధ్యమైంది. ఐక్య భారత్ స్ఫూర్తి భారతదేశం యొక్క అంతర్గత శక్తిని, వైవిధ్యంలో ఐక్యతను చాటి చెప్పడానికి ఈ రోజును పాటిస్తారు. భారత ప్రభుత్వం 2014లో ఏక్తా దివస్‌ను అధికారికంగా ప్రారంభించింది. భారతదేశాన్ని ఏకం చేయడంలో ఆయన దృఢ నిశ్చయం మరియు ధైర్యం ఎంతో ఉండేది అని మరియు 'భారతదేశపు ఇనుప మనిషి' అని కూడా పిలుస్తారు అని అయన తెలియ చేస్తూ యువత కూడా అయనను ఆదర్శనంగా తీసుకొని పని చేయాలనీ తెలిపారు.

# చంద్రశేఖర్ కుటుంబానికి వాటర్ ప్లాంట్ యూనియన్ అండ

హుజురాబాద్ అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

ఇటీవల మరణించిన సాహితీ వాటర్ ప్లాంట్ చంద్రశేఖర్ కుటుంబానికి జమ్మికుంట టౌన్ వాటర్ ప్లాంట్ యూనియన్ సభ్యులు అండగా నిలిచారు. యూనియన్ సభ్యులు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా,మానవతా దృక్పథంతో యూనియన్ తరపున 11,500 ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు నరేష్, సంతోష్, శ్రీను, ప్రసాద్, చందు, సంపత్, సంతోష్, రాజు, రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్రీనాథ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో తమ సహెూద్యోగి కుటుంబానికి అండగా నిలవడంలో యూనియన్ సభ్యులు తమ ఐకమత్యాన్ని చాటుకున్నారు.



## దేశ అభివృద్ధిలో ఇందిరాగాంధీ సేవలు ఎనలేనివి సొనల మండల కాంగ్రెస్ నాయకులు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 31 :-

ఉక్కు మహిళ భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత శ్రీమతి ఇందిరాగాంధీ గారి వర్ధంతి సందర్భంగా నేడు సోనాల మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఎనలేని సేవలు చేసి భారతదేశ అభివృద్ధిలో భాగంగా తన ప్రాణాలను సహితం త్యాగం చేసిందని తాను సాహొసోపేతమైన నిర్ణయాల వల్ల దేశం అభివృద్ధి



వైపు నడిచిందని నాటి కాలంలో టాక్స్ పే చేసే వారికి మాత్రమే బ్యాంక్ అకౌంట్ లో ఉండేవని కానీ నిరుపేద ప్రజలకు కూడా బ్యాంకు ద్వారా సహాయం అందించాలన్న ఉద్దేశంతో 14 బ్యాంకులను జాతీయం చేసింది దానితోపాటు బికారి హటావో తీసుకువచ్చి పేదరికాన్ని నిర్మూలన చేసిందని అంతేకాకుండా భారత దేశ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్తో 1971 లో యుద్ధం చేసి బంగ్లాదేశ్ కు స్వతంత్రాన్ని సాధించి పెట్టిందనీ భారతదేశ విద్యా విధానాన్ని నూతన జాతీయ విద్యా విధానం 1968 లో తీసుకువచ్చి కొటారి కమిషన్ వేసి జాతీయ విద్యా విధానాన్ని పెనుమార్పులు తీసుకువచ్చి విద్యారంగాన్ని బలోపేతం చేసిందని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంస్కరణల ద్వారా భారతద

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 31.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో జిల్లా నాయకులు ముద్దసాని రాంచంద్రారెడ్డి సమక్షంలో జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు మొగిలి పాక గ్రామ రైతులు చెరువు నిండిన సందర్భంగా చెరువు అలుగు దగ్గర పాలాభిషేకం నిర్వహించినారు. జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. బునాదిగాని కాలువ నుండి రైతులకు నీరు అందించడానికి గత రెండు నెలలుగా ప్రయత్నంచేస్తున్న చెరువులు అన్ని నింపుకుంటూ మొగిలిపాక గ్రామానికి నీరు



అందించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మొగిలిపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించినారని. మొగిలిపాక చెరువునుండి అలుగు పోస్తున్న సందర్భంగా రైతులు సంతోషంతో0 వ్యక్తపరిచినారని మీడియాతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని రామచంద్రారెడ్డి మామిడి సత్తిరెడ్డి పబ్బుఎల్లయ్య గౌడ్ జయసింహారెడ్డి అంజిరెడ్డి నీశాఖ రెడ్డి మొగిలిపాక పాపయ్య జడిగే వెంకన్న సిద్దయ్యచారి మొగిలి పాక నరసింహ జాడిగే నరసింహ జడిగే ముత్యాలు గంట చంద్రకళ జక్కసంజీవరెడ్డి గంట చంద్రయ్య భీమనగోని నరసింహ సిపిఎం పార్టీ కార్యదర్శి మొగిలిపాక నరసింహ యూత్ నాయకులు రాంబాబు పరుశరాములు బజరంగ యూత్ సభ్యులు జడిగే మధు గుండాల సాయి మరియు సర్వ పెల్లి రైతులు గంట నరసింహ కల్వకుంట్ల రంగారెడ్డి ముక్కాల వెంకన్న దేశ బోయిన స్వామి దేశబోయిన శేఖర్ మర్రిపెల్లి దశరథ కల్వకుంట్ల సుదర్శన్ రెడ్డి తదితరులు రైతులు పాల్గొని సంతోష వ్యక్తుపరిచినారు.

# రాష్ట్రీయ ఏక్త దివాస్ 2025 రన్ ఫర్ యూనిటీ







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల చివరి రోజుని పురస్కరించుకుని మల్కాజ్‌గిరి జోన్ రాచకొండ పోలీసులు రాష్ట్రీయ ఏక్తా దివాస్- 2025, రన్ ఫర్ యూనిటీ(2KM) కార్యక్రమమును నిర్వహించారు ముఖ్య అతిథిగా రాచకొండ సీపీ సుదీర్ బాబు సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ ఎవరెస్ట్ అధిరోహిని అన్విత రెడ్డి అంతర్జాతీయ అథ్లెట్ కల్పన, పాల్గొని జండా ఊపి ప్రారంభించి, పాల్గొన్నారు ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వరకు (2k) రన్ ఫర్ యూనిటీ సాగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని పోలీస్ అమర వీరుల స్మృతిని గుర్తు చేసుకుంటూ దేశ ఐక్యమత్యాన్ని చాటే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో రాచకొండ సీపీ సుదీర్ బాబు తో పాటు, మల్కాజిగిరి డీసీపీ పద్మజ అడిషనల్ డీసీపీ ఎసిపిలు ఉప్పల్ నాచారం మేడిపల్లి పోచారం ఘట్కేసర్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో సభ్యులు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోండి

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,అక్టోబర్31(తెలంగాణ పత్రిక)

సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్ ను కూడా ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని



అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు.ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు.రాబోయే రోజుల్లో ఇంకా డిపాజిట్లు పెరిగేవిధంగా ఖాతా దారుల్లో విశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారులకు సేవలు అందించడమే కాకుండా లోన్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉపయోగపడు తుందని ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమర్పించిన వారేనని వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ విలేఖరుల సమావేశంలో చర్ల పద్మ,దండి రవీందర్, బొబ్బిలి విక్టర్,ఎండి చంద్, షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, హసీనా, అస్థాపురం రమేష్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## చేన్నన్న నీకు ఇది తగునా మాలలను ఎన్నిసార్లు అమ్ముతావు

-కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం ఇది సరైన పద్ధతి కాదు.

-తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్,

-మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ ఖండన.

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీలను విడదీసి వర్గీకరణ చేస్తే ఇంతవరకు ఏ మాల నాయకుడు మాట్లాడలేని ప్రభుత్వంతో పోరాడలేని నాయకులు ప్రభుత్వానికి అమ్ముడుపోయే విధంగా ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇవ్వడం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఇది నీకు తగునా.. మాలలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం వేయండి అని చెప్పడం ఇది మాలల జాతిని తాకట్టు పెట్టినట్టే ఉంది నీ మాటల్లో ఒకపక్క మాలలు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాలలు 30 మంది నామినేషన్ల వేస్తే మన మాల అభ్యర్థికి మద్దతు



ఇవ్వకుండా అధికార పార్టీకి మద్దతు ఇవ్వడం ఇది సరైన పద్ధతి కాదు మద్దతును వెంటనే ఉపసంహరించుకొని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి వర్గీకరణను కొట్టివేసే విధంగా అన్ని మాల కుల సంఘ నాయకులను కలుపుకొని ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నవంబర్ 23 న హైదరాబాదులో మాలల రణభేరిని మీటింగ్ పెడుతున్నావు కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోసమా.. ఎందుకు పెడుతున్నావు నువ్వు అమ్ముడు పోవడానికా..మాలలను అమ్ముతున్నావా నీ పెద్దరికం ఇదేనా మాల మహానాడు నీకు నువ్వే జాతీయ అధ్యక్షుడు అని ప్రకటించుకొని మాల మహానాడు మీటింగులు పెట్టి మాలలను ఎంతకాలం మోసం చేస్తావు నీకిది తగునా మాలల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా నీజీవితకాలం మోసం చేస్తావు చెన్నన్నా ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తొగరు భాస్కర్, జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, పట్టణ అధ్యక్షులు తలారి రాధాకృష్ణ, రెండు జిల్లాల ఇన్చార్జి కరాటే వేణు, జెట్టి నవీన్ బాబు, కొట్టే నాగేంద్రబాబు, దోతుల వెంకన్న, యువజన అధ్యక్షులు పోతురాజు కమలాకర్, ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రచార కార్యదర్శి పాగ యోనా తదితరులు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ను కాంగ్రెస్ పార్టీకి మద్దతును వెంటనే ఉపసంహరించుకోవాలని ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు హెచ్చరించారు.

## సంజేపు వారి వివాహా వేడుకలో

- కోసూరి శ్రీనివాసరావు



అక్టోబర్ 31 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం పెద్దరామపురం గ్రామానికి చెందిన సంజెపు నరసింహారావు,సుగుణ దంపతుల కుమార్తె రాజేశ్వరి గోపి వివాహం ఖమ్మం మారెమ్మతల్లి దేవాలయం రెడ్డిపల్లి పంక్షన్ హల్ నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు,నల్లమోతు లక్ష్మయ్య,పొట్లపల్లి శేషగిరి, రావు,కొనకంచి మోషే,చల్లా బాబు,కనగంటీ ముత్తయ్య, భీరెల్లి కృష్ణరాములు, సంసోన్,మురళి,దుర్గారావు కృష్ణసాయి,సుధాకర్ తదతరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## రాయికోడ్ లో ఏక్తా దివస్ సందర్భంగా టూకే రన్ కార్యక్రమం



సంగారెడ్డి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి........

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ పోలీసుల ఆధ్వర్యంలో "ఏక్తా దివస్" సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఏక్తా, ఐక్యత ప్రాధాన్యతను చాటుతూ రాయికోడ్ ప్రధాన రోడ్డు మార్గంలో 2కె రన్‌ను నిర్వహించారు. రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్, ఎంపీడీఓ షరీఫ్ లతో కలిసి వివిధ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, మండలంలోని యువకులు, తదితరులు ఈ టూకే రన్‌లో పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం

-1986-87 జడ్.పి.ఎస్ .ఎస్ ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 31 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం గన్ముకుల గ్రామానికి చెందిన, వీణవంక జడ్.పి.ఎస్.ఎస్ 1986-87 బ్యాచ్ ఎస్ఎస్సి పూర్వ విద్యార్థి కొత్తపల్లి నగేష్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వడ్డేపల్లి రాజయ్య( రెడ్డిపల్లి ), దాసరపు బుచ్చయ్య ( రామకృష్ణాపూర్ ), కుర్మిండ్ల మల్లయ్య( శ్రీరాముల పేట) లు స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడు నగేష్ భార్య కవితకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కు పితృవియోగం

- మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తండ్రి కల్లూరు మున్సిపాలిటీ వాస్తవ్యులు సత్యనారాయణ మరణవార్త తెలిసి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. సత్యనారాయణ మరణం బాధాకరమని పేర్కొన్న నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

## మేడిపల్లి మండలంలో ఘనంగా ఏ ఐ టి యు సి 106వ ఆవిర బావ దినోత్సవ వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర నాయకురాలు పారిజాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ హాజరైనారు. ఏఐటియుసి మండల కార్యదర్శి దండు రమేష్ ఏఐటియుసి జండాను ఎగరవేసినారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి రచ్చ కిషన్ తండు రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అన్నారు. 1920 వ సంవత్సరంలో ఆవిర్భవించిన తర్వాత అనేక కార్మిక చట్టాలు వచ్చాయని 1921లో ప్రాక్టీస్ యాక్టుకు సవరణ చేయించు కున్నాము. అలాగే 1923 కార్మిక నష్టపరిహార చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ సవరణ చేయించుకున్నామని తెలియజేశారు. కార్మిక వర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్రంలో కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషిచేసి అసాధారణ త్యాగాలు బలిదానాలు, పోలీస్ దాష్టికాలు, పెట్టుబడిదారుల గుండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్ ఎరుపెక్కిందన్నారు కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని తెలియజేశారు. మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు జి నాగరాజు, ఎండి అన్వర్, బి ఐలయ్య, కే ప్రమీల, ఆండాలు, ఇస్తారి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్ ధనలక్ష్మి, జే మనోహర, డి కృష్ణకుమారి, కే కుమారి, పి సుశీల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఈవోగా, సోందే సుష్మ భవాని...

-సుష్మ భవానిని అభినందించిన స్థానిక ఎమ్మెల్యే పాయం.

మణుగూరు అక్టోబర్ 31,తెలంగాణ పత్రిక.



మార్మల ప్రాంతమైనటువంటి చినరావి గూడెం గ్రామానికి చెందిన సోందే కుటుంబరావు, జానకిల కూతురు సుష్మా భవాని చిన్నతనం నుండి చదువులో రాణిస్తూ చదువుల తల్లిగా పేరు తెచ్చుకుని, ఉన్నత చదువులు చదివింది. ఈ నేపథ్యంలో సోందే సుష్మ భవాని ఇటీవల డిపార్ట్మెంటల్ లో పరీక్షలు రాసి, ఐసిడిఎస్ ఎక్స్టెన్షనల్ ఆఫీసర్ (ఈవో)గా ఉద్యోగాన్ని , తను పుట్టి పెరిగి ఉన్న మణుగూరులో సాధించడం తో గ్రామస్తులు సుష్మ భవానికి అభినందనల తో ముంచెత్తారు. ఈ నేపథ్యంలో ఐసిడిఎస్ పోస్ట్ అపాయింట్మెంట్ లెటర్ ను స్వయంగా పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క చేతుల మీదుగా అందుకోవడం మరింత ఆనందాన్నిచ్చిందని సుష్మ భవాని తల్లిదండ్రులు సోందే కుటుంబరావు జానకిలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కొత్తగా ఉద్యోగాన్ని సాధించిన సొందే సుష్మ భవాని తండ్రి కుటుంబరావులు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదువుకొని స్థానికంగా ఉద్యోగం సంపాదించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా సుష్మా భవాని తల్లిదండ్రులు సోందే కుటుంబరావు జానకి లను అభినందించారు.

## పెండింగులో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ నాయకులు



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 31

ఆత్మకూర్ మండల కేంద్రంలో గురువారం మహాత్మా గాంధీ చౌరస్తా ఆవరణలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలను చెల్లించాలని వారు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సిక్ విలేజ్ లో 880 గ్రాముల గంజాయి పట్టివేత

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

సికింద్రాబాద్ సిక్ విలేజ్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ బి టీమ్ సీఐ బిక్షారెడ్డి,ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. సోహిల్ అనే వ్యక్తి వద్ద 200 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.880 గ్రాములుగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. సోహిల్ నాగపూర్ నుంచి గంజాయిని తీసుక వచ్చి హైదరాబాద్ లో అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిపారు.నిందితుడి వద్ద ఉన్న స్కూటీని, సెల్ ఫోన్‌ను, గంజాయిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లోఅప్పగించారు..

**ఉప్పల్ 325 గ్రాముల గంజాయి పట్టివేత..**



ఉప్పల్ విజయపురి కాలనీలో గంజాయి అమ్మకాలు జరగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ బీ టీమ్ ఎస్సై బాలరాజు సిబ్బంది కలిసి దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల్లో 325 గంజాయిని పట్టుకున్నారు. రెండు వాహనాలను, నాలుగు సెల్ ఫోన్లుతోపాటు నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.గంజాయి కేసులో రవి



తేజ, జగదీశ్వర్, దీలిప్, చరణ్‌లను అరెస్టు చేసి ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు..

# మంగపేట పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం

-అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని జరుపుకున్న పోలీసులు,యువకులు

మంగపేట,అక్టోబరు31(తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా మంగపేట మండలంలో ఉన్న పోలీసు స్టేషన్ పరిధిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మంగపేట పోలీస్ లు మంగపేట కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాంలో సుమారు 200 మంది పాల్గొన్నారు అనంతరం ఎస్సై టీవీ సూరి మాట్లాడుతూ భారత



స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత కూడా సుమారు 565 రాజ్యాలు హైదరాబాద్ సంస్థనంతో కలిపి భారత్ లో విలీనం కాలేదు. దేశానికి మొదటి ఉప ప్రధాని,హోం శాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వున్నారు. వీరు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు,ఆటక్ నుండి కటక్ వరకు వున్న చిన్న చిన్న రాజ్యాలను భారతదేశంలో కలపడానికి విశేషమైన కృషి చేసారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధైర్యం,రాజకీయ చాణక్యం, స్థిరమైన సంకల్పం వల్లనే భారత యూనియన్ లో చిన్న చిన్న రాజ్యాలన్నీ కలపగాలిగారు. భారత్ ను ఒక సర్వభౌమ దేశంగా ఏకికరించే మహత్తర కార్యానికి పునుకునుని సఫలికృతమయ్యారు దేశాన్ని ఒకటిగా చేసారు. అందుకే పటేల్ 150వ జయంతిని దేశం మొత్తం సంబరాలు జరుపుకుంటున్నామని యువకులకు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ బూత్ అధ్యక్షుడు మెస్రం ప్రకాష్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 31:-

నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బజార్ హత్నూర్ మండలంలోని బాలన్ పూర్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు చేరిన వారిలో బీజేపీ బూత్ అధ్యక్షుడు మెస్రం ప్రకాష్ వారితో పాటు పెందుర్ నాందేవ్, మాడవి నాగేష్, గెడం విజయ్ భాస్కర్, మాడవి భీమ్ రావు, గెడం దాస్రు, మెస్రం అజయ్ కుమార్, గెడం సురేష్, ఉయిక చంద్రభాన్, జల్లి రాములు, గెడం అనిల్ లు చేరారు ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ...బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని, ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, వారి వ్యక్తిత్వం చూసి వారితో కలిసి మా గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయి, బీజేపీతో ఒరిగేదేమీ లేదని గ్రామస్థాయిలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని త్వరలోనే గ్రామానికి వస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, సిరికొండ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సాబ్లే కార్తర్ సింగ్, యండి సద్దాం, జాదవ్ కపిల్, రాథోడ్ రమేష్, రాం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

-నివాళులర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

యాచారం అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక):-

ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ గజయంతి సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో హయత్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్



భారతదేశ ఐక్యతకు ప్రతీక,దేశ ఏకీకరణ శిల్పి అని పేర్కొన్నారు.ఆయన ధైర్యం,దూరదృష్టి,కఠిన నిబద్ధత వల్లనే దేశంలోని 562 సంస్థానాలు భారత సమాఖ్యలో విలీనం కావడం సాధ్యమైందన్నారు.దేశ నిర్మాణంలో పటేల్ పాత్ర అపూర్వమని,ఆయన చూపిన మార్గం ఇప్పటికి కూడా ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు.యువత సర్దార్ పటేల్ త్యాగాలు,నాయకత్వం,సేవా భావాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఉగాది ఎల్లప్ప,పారంద మహేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ,నాయకులు వస్పరి వెంకటేష్,జనార్ధన్,ఇట్టబోయిన నర్సింహా,పిట్టల జంగం,శక్తి సింగ్,మధు,సూర్య నాయక్,బాలు,జంగా రెడ్డి,మొగులయ్య,శంకర్ నాయక్,అమల్,సురేష్,ఎర్ర శ్రీకాంత్,బాలు నాయక్,అరుణ్ బీజేవైఎం నాయకులు ప్రేమ్,అఖిల్,అభి,నాగరాజ్ ఇతర నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జాతి ఐక్యతకు నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్






అక్టోబర్ 31 నేలకొండపల్లి (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం. జాతి ఐక్యతకు నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేలకొండపల్లి లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శవంతమైన జీవితంతో పాటు స్వదేశీ సంస్థానాలను దేశంలో విలీనం చేయడంలో ఆయన పాత్ర ఎనలేనిది అన్నారు. పటేల్ వంటి గొప్ప నేతలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు రాణించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులచేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, డాక్టర్. నారాయణస్వామి,వెంకన్న, శర్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అవమానభారంతో వివాహిత మహిళ ఆత్మహత్య

**-తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్ వేధింపులు తాళలేక మహిల ఉరివేసుకుని ఆత్మహత్య.**

**-బంగారం దొంగతనం చేసిందని సోమనర్సమ్మను (50) పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి వేధింపులు.**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

వేధింపులు తాళలేక సోమ నర్సమ్మ ఉరివేసుకొని ఆత్మహత్య. సోమ నర్సమ్మ మృతితో తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో ఉద్రిక్తత.తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ వేధింపులకు తాళలేక ఓ మహిళ మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. మృతురాలి కుమార్తెలు, కుమారుడు సరిత, అనిత, మహేష్ లు తెలిపిన వివరాల ప్రకారం. గత 15 రోజుల క్రితం తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన సోమ నర్సమ్మ



(50) బావ మల్లయ్య ఇంటిలో బంగారం పోయిందనే నెపంతో సోమ నర్సమ్మ పై తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో వెంపటి గ్రామానికి చెందిన కొంతమంది పెద్దమనుషులు, మల్లయ్య కలిసి పోలీస్ స్టేషన్ కి వెళ్లి పలుమార్లు ఫిర్యాదు చేయగా, గురువారం రాత్రి 8 గంటల వరకు తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో సోమనర్సమ్మను ఉంచారు. తుంగతుర్తి ఎస్సై క్రాంతికుమార్ కనీసం మహిల అని కూడా చూడకుండా, వేధింపులకు గురిచేసి, నిన్ను జైలుకు పంపుతాం, నీవే దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని నీ ఫింగర్ ప్రింట్స్ ఉన్నాయని కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేశారన్నారు. దీనితో ఆవేదనకు గురైన సోమ నర్సమ్మ రాత్రికి రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. జరిగిన సంఘటనపై SI ని వివరణ అడగగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. సోమనర్సమ్మ మృతిపై పూర్తిస్థాయి నిర్లక్ష్యం వహించిన ఎస్సై క్రాంతి కుమార్ పై పోలీస్ ఉన్నత అధికారులు, జిల్లా పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



సంగారెడ్డి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని CCI అధికారులను కోరారు . రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మేలసంగం లోని కాటన్ మిల్ లో cotton కార్పొరేషన్ అఫ్ ఇండియా అద్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలసి ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి



దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని CCI ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులకు కనీస మద్దతు ధర ను కల్పించాలని CCI అధికారులను మంత్రి కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సదాశివ పేట , రాయికోడ్ , నారాయణ ఖేడ్ , జోగిపేట , వాట్పల్లి మండలాల పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని CCI



అధికారులు కోరారు . గత వర్షాకాలం (2024-25) లో 3 లక్షల 80 వేల క్వింటాల్ల పత్తిని కోనుగోలు చేసి రైతులకు 280 కోట్ల రూపాయలను చెల్లించామని CCI అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి వివరించారు . పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని మంత్రి అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా రైతులకు జొన్న విత్తనాలను ఉచితంగా పంపిణి చేశారు . ఈ కార్యక్రమం లో CCI సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ వరుణ్ , జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

# 8,9,10 న జాతీయ, రాష్ట్ర, అండర్ 17 కబడ్డీ క్రీడలు

**-ఏడూళ్ల బయ్యారంలో క్రీడా ప్రాంగణం ఏర్పాట్లు**

**-రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల పోటీలకు 650 క్రీడాకారులు హాజరవుతారు. ఎమ్మెల్యే పాయం.**

మణుగూరు అక్టోబర్ 31,తెలంగాణ పత్రిక.

పినపాక మండలం ఏడూల బయ్యారంలో జాతీయ, రాష్ట్ర, అండర్ 17 బాల బాలికల కబడ్డీ క్రీడా పోటీలు. ఈనెల 8, 9, 10, తేదీలలో జరుగనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పాయం వెకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ క్రీడా పోటీలకు రాష్ట్రస్థాయి, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి క్రీడాకారులు సుమారు 650 మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు కోసం ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అండర్ 17 జాతీయ ,రాష్ట్ర బాల బాలికల వసతి సౌకర్యాల ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నాం అని అన్నారు.



అలాగే క్రీడాకారులకు కావాల్సిన వసతులు, కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్పించబడతాయని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జాతి స్థాయి కబడ్డీ క్రీడలు జరగడం చరిత్రలో మొట్టమొదటిసారి అని, ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే పినపాక లో జరిగే క్రీడా పోటీలు చరిత్రలో నిలిచిపోయేలా అంగారంగ వైభవంగా జరపడం కోసం ఏర్పాటు చురుగ్గా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు



జనవరి 7 నుండి 11 వరకు మహారాష్ట్ర లోని అహల్య నగర్లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం . డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జాతీయ, రాష్ట్ర, అండర్ 17 క్రీడా పోటీల ఆహ్వాన పత్రిక ఆవిష్కరించి, సమావేశంలో పాల్గొన్న అధికారులకు, తదితరులకు ఆహ్వాన పత్రికలు చేతికి అందించారు. ఎంపీడీవో సంకీర్త్ , ఎంపీఓ వెంకటేశ్వర్లు. ఎంఈఓ నాగయ్య ,కంది సుబ్బారెడ్డి. మండల అధ్యక్షుడు పి. నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ, కూచిపూడి బాబు. సుబ్బారెడ్డి, టి.శ్రీనివాస్, వెంకన్న పి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో 'చిల్డ్రన్ పార్క్', జిమ్ ప్రారంభం



**- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

**- అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరంబీ 72 యూనిట్ల రక్తం సేకరణ**

హుజురాబాద్ అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పోలీస్ కమిషనర్ సీపీ గౌష్ ఆలం జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ మరియు స్టేషన్ సిబ్బంది కోసం జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, చిన్నారుల మానసిక ఉల్లాసం, పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం కోసం ఈ సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని హుజురాబాద్ డివిజన్‌లో ఏసిపి మాధవి



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సీపీ గౌష్ ఆలం అభినందించారు. ఈ శిబిరంలో సిబ్బంది మరియు ప్రజల సహకారంతో మొత్తం 72 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు సీపీ తెలిపారు. సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సీపీ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేసినందుకు, అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో చిల్డ్రన్ పార్క్ మరియు జిమ్ ఏర్పాటుకు విశేష కృషి చేసినందుకు ఏసిపి మాధవిని మరియు జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణతో పాటు వారి సిబ్బందిని సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## జక్కిడి వారి పెళ్లి పిలుపుకు హాజరైన అరూరు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు .



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 31.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామ వాస్తవ్యులు జక్కిడి నర్సిరెడ్డి, కుమారుడు పృద్వి, పూజా వివాహము ఉత్సవం ధర్మోజిగూడ, జయ గార్డెన్, చౌటుప్పల్,లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, సింగల్ విండో డైరెక్టర్ ఆవులస్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులుఆవుల సత్యనారాయణ, ఆరూరు రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు,

## పరామర్శించిన బలరాం జాదవ్.





బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 31 :-

ఇచ్చోడా మండలం కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన శివకుమార్ అలాగే కాగితపు సాయికు గత మూడు నాలుగు రోజుల క్రితం బైక్ ప్రమాదం జరిగి హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఇరువురిని పరామర్శించి ప్రమాదాని గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆదే గ్రామానికి చెందిన జాదవ్ నితిన్ పెద్ద నాన్న జాదవ్ సుభాష్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని వారిని కూడా పరామర్శించడం జరిగింది. నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన ఎన్ టీవీ పాత్రికేయ మిత్రుడు రమణవేణి శ్రీనివాస్ ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసు కోని వారిని కూడా పరామర్శించడం జరిగింది.

## గీతంలో ఉత్సాహభరితంగా హాలోవీన్ సంబరాలు

**- 'షాడోస్ అండ్ సిల్హౌట్స్'తో కళ, సంగీతం, ఫ్యాషన్‌ల మేళవింపు**





పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణం శుక్రవారం హాలోవీన్ వాతావరణం లో మునిగిపోయింది. క్యాంపస్ లైఫ్ విభాగంలోని వాస్ట్రోనోవా, అనిమే మాంగా, జీ-స్టూడియో, అర్కా లు సంయుక్తంగా 'షాడోస్ అండ్ సిల్హౌట్స్' పేరుతో వినూత్న వేడుకను నిర్వహించాయి.కాస్‌ప్లే కవాతులు, థ్రిల్లింగ్ మర్డర్ మిస్టరీ, ఎస్కేప్ రూమ్ సవాళ్లు, ఉల్లాసమైన డీజే నృత్యాలు, ర్యాంప్‌వాక్, ఒరిగామి కార్యశాల, సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఉత్సాహపరిచాయి. ప్రాంగణం అంతా మినీ కామిక్-కాన్‌లా మారి, విద్యార్థుల సృజనాత్మకత, స్నేహం, ఆనందాన్ని ప్రతిబింబించింది. విద్యార్థుల అభిప్రాయం ప్రకారం ఇది ఈ యేడాది అత్యంత ఉత్సాహభరితమైన, చిరస్మరణీయమైన వేడుకగా నిలిచింది.

## ఏబీసీడీఓలకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి పొన్నం



హైదరాబాద్, అక్టోబర్ 31, తెలంగాణ పత్రిక:

సెక్రటేరియట్లో ఇటీవల గ్రూప్ 2 ఫలితాల్లో అసిస్టెంట్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి (ఏబిసిడిఓ)గా ఎంపికైన 16 మందికి సత్కరించి నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారికి తమ నూతన ఉద్యోగ ప్రయాణంలో బీసీ సంక్షేమ శాఖకి మంచి పేరు తీసుకురావాలని, విధుల్లో నిబద్ధత, నిజాయితీ, పారదర్శకంగా పని చేయాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమయాదేవి, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గడప గడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేకే మహేందర్ రెడ్డి





హైదరాబాద్, అక్టోబర్ 31, తెలంగాణ పత్రిక:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం హస్తం గుర్తుకే ఓటు వేయాలని డివిజన్ ప్రజలను కోరుతూ గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె. మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఇంటికి వెలుగు తెచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### ఉచిత కరెంటుతో ఆనందంలో తెలంగాణ ప్రజలు!



తెలంగాణ పత్రిక ప్రతినిధి

గత పది సంవత్సరాల పాలనలో పేదవాడి జీవితంలో వెలుగు కనబడలేదు. ప్రతి నెలా వెయ్యి రూపాయల కరెంటు బిల్లు కట్టి కట్టి ప్రజల జీవితం అంధకారమై పోయింది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక, ఉచిత కరెంటు పథకం రూపంలో ప్రజల ఇళ్లలో సిరివెలుగులు నిండాయి. ఆర్థిక భారాలు తగ్గి, ఆ డబ్బుతో పిల్లల చదువులు, కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్నామని ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. రాష్ట్రం నలుమూలల పేద, మధ్యతరగతి కుటుంబాలు రేవంత్ రెడ్డి సర్కారు పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నాయి. “ఇప్పుడు మా ఇంట్లో వెలుగు మాత్రమే కాదు ఆశ కూడా వెలిగింది” అంటున్నారు ప్రజలు గర్వంగా. ఉచిత కరెంటు పేదవాడి జీవితాన్ని వెలిగించిన రేవంత్ రెడ్డి సంకల్పం!

# ఉక్కుమనిషికి ఘన నివాళి

- దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే కర్తవ్యాన్ని నిబద్ధతతో కొనసాగించేందుకు పోలీసు వ్యవస్థ తమ సంకల్పాన్ని పునర్ఘటిస్తుంది
- ప్రజలు ఐక్యత శక్తిని విశ్వసించి, శాంతియుత సమాజాన్ని నిలబెట్టడంలో పోలీసులకు సహకరించాలి.
- రన్ ఫర్ యూనిటీ పేరుతో 5కే రన్ విజయవంతం
- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా 5 కిలోమీటర్ల పరుగు.
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బంది అధికారులు.
- పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు.
- విజేతలుగా నిలిచిన మొదటి 20 మంది పురుషులకు, 5 మహిళలకు ప్రశంసా పత్రాల అందజేత.
- స్వాతంత్ర దేశం ఒక్క దాటిపై రావడానికి ఉక్కుమనిషి సేవలు అనిర్వచనీయం
- ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్







అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద ఉదయం ఆరు గంటలకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు 5కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ పరుగును జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. మొదటగా వేదికనలంకరించిన పెద్దలు అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు దేశం ఐక్యతగా ఉండడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. తదుపరి ముఖ్య అతిథి అదనపు ఎస్పీ ఉట్నూర్ మాట్లాడుతూ దేశ ఐక్యత శక్తి , సమగ్రతను కాపాడే కర్తవ్యాన్ని మరోసారి నిబద్ధతతో కొనసాగించేందుకు పోలీసు వ్యవస్థ తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించిందని, ప్రజలు ఐక్యత శక్తిని విశ్వసించి, శాంతియుత సమాజాన్ని నిలబెట్టడంలో పోలీసులతో పాటు సహకరించాలని కోరారు. దేశ సమగ్రత ఐక్యతను, కాపాడడానికి కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ జయంతి జాతీయ సమైక్యత దినోత్సవం పేరుతో నిర్వహించడం జరుగుతుంది, ఈ సంవత్సరం యూనిటీ డే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈరోజు జిల్లా కేంద్రంలో 5కే రన్ నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి విచ్చేసిన యువత విద్యార్థులు పోలీసు అధికారులకు అభినందనలు తెలియజేశారు. దేశ సమగ్రతను సర్దార్ వల్లభాయ్ పటేల్ కాపాడడానికి తన వంతు కృషి చేస్తూ స్వాతంత్ర భారతదేశానికి ఒకదాటిపై తీసుకువచ్చి భారతదేశ నిర్మాణానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. పోలీసు వ్యవస్థ సైతం స్వాతంత్ర భారతదేశాన్ని శాంతిభద్రతల పరిరక్షణలో కాపాడుతూ నిరంతరం ప్రజాసేవలో పాల్గొంటుందని తెలిపారు. ఉదయం 6 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు ప్రారంభమైన పరుగు పట్టణంలోని ప్రధాన కూడళ్ల లైనా కలెక్టర్ చౌరస్తా ఎన్టీఆర్ చౌక్ వినాయక చౌక్ నేతాజీ చౌక్ అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగి తిరిగి అదే మార్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంనకు చేరుకోవడం జరిగింది. విజేతలుగా నిలిచిన మొదటి 20 మంది పురుషులకు మరియు ఐదుగురు మహిళలకు ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, డివైఎస్ఓ, పట్టణ సిఐలు రిజర్వు ఇన్స్పెక్టర్లు రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ యువ సేవా సంఘ్ - గో రక్ష దళ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడి గా చేవుల నరేష్

కల్లూరు అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)

భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ గో రక్ష దళ్ నేషనల్ ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు ప్రత్యేక చొరవతో జాతీయ అధ్యక్షులు రోషన్ గుప్తా ఆదేశాల మేరకు జారీ చేయబడింది. చేవుల నరేష్ ఖమ్మం జిల్లాలో గోమాత రక్షణ, అవగాహన కార్యక్రమాలు, మరియు సేవా కార్యక్రమాలను పూర్తి నిబద్ధతతో నిర్వహించాల్సి ఉంటుంది అని తెలియజేశారు. సంఘం యొక్క ప్రాథమిక విలువలు సేవ (సర్వీస్), సన్స్కార్ (క్యారెక్టర్), రాష్ట్రమ్ నిర్మాణం (నేషన్ బిల్డింగ్) ఆధారంగా నడుచుకుంటూ, గో సేవా కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించబడింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుంది. భారతీయ యువ సేవా సంఘ్ గో రక్ష దళ్ తరపున చేవుల నరేష్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో గోమాత సేవా కార్యక్రమాలు మరింత బలంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము. డా. అడ్వ. సౌరభ్ దాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థ) భారతీయ యువ సేవా సంఘ్ – గో రక్ష దళ్, గోసేవా హీ పర్మధర్మ హై





BHARATIYA YUVA SEVA SANGH
Cow Protection Army
REG NO. - TN02E0175162 UDAYM NO. - TN020011864
AFFILIATED WITH MINISTRY OF MSME AND MINISTRY OF HOME AFFAIRS GOVT OF INDIA

Ref. -BYSS/CPA/2025/02 Date - 30-10-2025

To,
Mr. CHEVULA NARESH
District: Khammam
State: Telangana

Subject: Appointment as District President – Cow Protection Army, Bharatiya Yuva Seva Sangh

With the kind consent of Mr. Maddisetti Samelu ji, National In-Charge of Cow Protection Army, and under the direction of Mr. Roshan Gupta ji, National President of Bharatiya Yuva Seva Sangh (BYSS), you are hereby appointed as District President, Cow Protection Army – Bharatiya Yuva Seva Sangh, Khammam District, Telangana State.

You are expected to uphold the core values of the organization — Seva (Service), Sanskar (Character), and Rashtra Nirman (Nation Building) — and to lead initiatives related to cow protection, awareness, and service with full dedication and responsibility.

This appointment shall come into immediate effect.

We extend our best wishes for your noble service and leadership.

DR. ADV. SOURAV DAS
NATIONAL GENERAL SECRETARY (ORG)
BHARATIYA YUVA SEVA SANGH

गोसेवा ही परमधर्म है

# మంత్రిగా అజారుద్దీన్ అనే నేను ప్రమాణం స్వీకారం

- శాఖల పై రేవంత్ నిర్ణయం..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

ఇండియన్ క్రికెట్ మాజీ కెప్టెన్,కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. అనూహ్య పరిణామాల వేళ రేవంత్ కేబినెట్ లో అజారుద్దీన్ మంత్రి అయ్యారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా అజారుద్దీన్ కు మంత్రి పదవి దక్కింది. రాజ్ భవన్ లో గవర్నర్ మంత్రిగా అజారుద్దీన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇక.. అజారుద్దీన్ కు కేటాయించే శాఖల పైన రేవంత్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కొందరి మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. అజారుద్దీన్ ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి ఓడిపోయిన అజారుద్దీన్ కు..ఇప్పుడు అక్కడ ఉప ఎన్నిక వేళ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర మంత్రి వర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లేదు. జూబ్లీహిల్స్ లో మైనార్టీ ఓటింగ్ గెలుపు ఓటములను డిసైడ్ చేయటంలో కీలక భూమిక పోషించనుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో సీటు ఆశించిన అజారుద్దీన్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫారసు చేసారు. కోదండ రెడ్డి తో పాటుగా అజారుద్దీన్ పేరును గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనలకు ఆమోదం లభించ లేదు. ఏదైనా సాంకేతిక కారణాలో నిర్ణయం ఆగినా ఇతర కోటాలో ఆరు నెలల్లోగా అజారుద్దీన్ ను ఎమ్మెల్సీని చేయాలని రేవంత్ భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు మంత్రిగా అవకాశం కల్పించారు. ఇక,అజారుద్దీన్ కు మంత్రి పదవి ఖరారు అయిన తరువాత అనేక రకాల చర్చలు తెర మీదకు వచ్చాయి.




జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో ఒక వర్గం ఓట్ల కోసమే అజారుద్దీన్ ను మంత్రి చేస్తున్నారంటూ బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఎన్నిక తరువాత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. దీని పైన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అభిప్రాయం కోరారు. ఎలాంటి అభ్యంతరాలు రాకపోవటంతో ముందుగా నిర్ణయించిన విధంగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం జరిగింది. సీఎం రేవంత్ ,మంత్రులు ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఇక అజారుద్దీన్ కు మైనార్టీ సంక్షేమంతో పాటుగా మరో కీలక శాఖ అప్పగిస్తారని చెబుతున్నారు. ఈ అజారుద్దీన్ శాఖ పైన అధికారికంగా ఉత్తర్వుల ను జారీ చేయనున్నారు.ఇప్పుడు కేబినెట్ లో మరో రెండు బెర్తులు ఖాళీ ఉన్నాయి.డిసెంబర్ లో పూర్తి స్థాయిలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరి మంత్రి పదవులకు ఉద్వాసన మరి కొందరికి అవకాశం శాఖల మార్పు ఖాయంగా కనిపిస్తోంది..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్

**– ఐక్యత ర్యాలీ నిర్వహించిన బిజెపి పార్టీ శ్రేణులు, జిల్లా అధ్యక్షులు, బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద నుండి లక్ష్మీదేవి పల్లి మండలం మార్కెట్ యార్డ్ వరకు నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశంలోని వందలాది సంస్థానాలను వివిధ రకాల భాషలను, సంస్కృతి సాంప్రదాయాలను ఏకం చేసి ఐక్యంగా ఉంచి భారతదేశాన్ని నిర్మించిన నాయకుడు మేధావి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ప్రతి ఒక్క పౌరుడు సర్దార్ పటేల్ గారి ఉద్దేశాన్ని గుర్తించి పౌరులందరూ దేశ అభ్యున్నతికి, అభివృద్ధికి పాటు పడలని యువతకు






పిలుపునిచ్చారు, కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్,రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ రావు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, జిల్లా మహిళా నాయకురాలు బైరి నిర్మలాదేవి,జల్లారపు శ్రీనివాస రావు, జిల్లా యువ నాయకులు యమ్మూరి శివ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్, మండల అధ్యక్షులు,బలగం శ్రీధర్, మాలోత్ గాంధీ నాయక్, వెంకన్న యాదవ్, మరియు జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మండలంలో నష్టపోయిన పంటలను పరిశీలించిన తుమ్మల యుగంధర్, దీపక్ నాయక్

అక్టోబర్ 31 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ, బూడిదంపాడు గ్రామాలలో రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి అధికంగా నష్టపోయిన పత్తి పంటలను రైతు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఈ కార్యక్రమంలో పాల్గొని నష్టపోయిన రైతు



కుటుంబాలతో తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా అధిక వర్షాలకు నష్టపోయే పంటలు కాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం చేకూరే విధంగా పామాయిల్ తోటలను పెంచాలని రసాయన ఎరువులు కాకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేయాలని కోరుతూ వాటికి కావలసిన డ్రిప్ పైపులు, మొక్కలను ఉచితంగా పంపిణీ చేసేలా ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించే విధంగా రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు,స్థానిక రైతులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# చలో హైదరాబాద్ ఆత్మగౌరవ ప్రదర్శనకు అందరూ తరలిరావాలి

**– బి.ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఇలాంటి దాడి జరిగింది**

**– నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్**

**– ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు, వి.హెచ్.పి.ఎస్ జాతీయ నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా కో–ఆర్డినేటర్ దండు శంకర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తలపెట్టిన ఆత్మగౌరవ ప్రదర్శనకు నవంబర్ 1న ఛలో హైదరాబాద్ తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు, వి.హెచ్.పి.ఎస్ జాతీయ నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా కో–ఆర్డినేటర్ దండు శంకర్ శుక్రవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించడంలో నిర్లక్ష్యానికి కారణమేమిటని, దాని వెనుక ఉన్న దృష్ట శక్తులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి



దళితుడు కావడం వల్లనే ఇలాంటి దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఇలాంటి దాడి జరిగేది కాదన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడిందని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించు కోలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన జరిగి రోజులు గడుస్తున్న ప్పటికీ నేరస్తుడి పై కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిపై జరిగిన దాడికి కేసు నమోదు చేయకపోతే, ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షించాలని, వెంటనే కేసు నమోదు చేయాలని అదేవిధంగా ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంత వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని గ్రామాల నుండి ఆత్మగౌరవ ర్యాలీ ప్రదర్శన ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మద్దతుగా వి.హెచ్.పి.ఎస్ సిద్ధిపేట కో–ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి కనకరాజు, ప్రధాన కార్యదర్శి కస్తూరి రాజిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, దుంబాల వేణుగోపాల్ గౌడ్, వైద్యుల శ్యామ్ కుమార్ లు పాల్గొన్నారు.

# గంభీరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 31

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఉన్న పోలీసు స్టేషన్ పరిధిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని సీఐ శ్రీనివాసగౌడ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పోలీస్ సిబ్బందితో పట్టణ కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాంలో సుమారు 200 మంది పాల్గొన్నారు అనంతరం సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారత స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత కూడా సుమారు 565 రాజ్యాలు హైదరాబాద్ సంస్థనంతో కలిపి భారత్ లో విలీనం కాలేదు. దేశానికి మొదటి



ఉప ప్రధాని, హెూంశాఖ మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వున్నారు. వీరు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, ఆటక్ నుండి కటక్ వరకు వున్న చిన్న చిన్న రాజ్యలను భారతదేశంలో కలపడానికి విశేషమైన కృషి చేసారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధైర్యం, రాజకీయ చాణక్యం, స్థిరమైన సంకల్పం వల్లనే భారత యూనియన్‌లో చిన్న చిన్న రాజ్యలన్నీ కలపగాలి గారు. భారత్ ను ఒక సర్వభౌమ దేశంగా ఏకికరించే మహత్తర కార్యానికి పునుకునుని సఫలికృత మయ్యారు దేశాన్ని ఒకటిగా చేసారు. అందుకే పటేల్ 150వ జయంతిని దేశం మొత్తం సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ గౌడ్ తో పాటు పోలీస్ సిబ్బంది యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గన్నోజు గోవిందమ్మకు 'సాహితీ సేవారత్న' పురస్కారం

**– త్యాగరాజ గానసభలో ఘనంగా అవార్డుల ప్రధానోత్సవం**

**– ఖమ్మం మహిళకు రాష్ట్ర స్థాయి గుర్తింపు**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా మహిళా నాయకురాలు, సామాజిక సేవకురాలు గన్నోజు గోవిందమ్మకి సాహితీ సేవారత్న పురస్కారం లభించింది. సాహిత్య, సామాజిక రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి గౌరవించేందుకు చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ప్రతీ సంవత్సరం ఈ పురస్కారాలను అందజేస్తోంది.ఈ ఏడాది పురస్కార గ్రహీతలలో ఖమ్మం జిల్లాకు చెందిన గోవిందమ్మ ని ఎంపిక చేయడం విశేషం. ఈ సందర్భంగా హైదరాబాద్ త్యాగరాజ గానసభ ప్రాంగణంలో ఘనంగా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మాజీ స్పీకర్ సిరికొండ



మధుసూదనాచారి ముఖ్య అతిథిగా హాజరై గోవిందమ్మకి పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు రవికుమార్, విశిష్ట అతిథి బింగి నరేందర్ గౌడ్, దైవజ్ఞ శర్మ, సాహితీ వేత్తలు, కళాకారులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. గోవిందమ్మ అనేక సంవత్సరాలుగా సాహిత్య రంగంలో రచనల ద్వారా సమాజానికి సేవ చేస్తూ, సామాజిక కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొంటున్నారు. అనాధలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు. పురస్కారం అందుకున్న తర్వాత గోవిందమ్మ మాట్లాడుతూ "ఈ గౌరవం నాకు మాత్రమే కాదు, ఖమ్మం ప్రజలందరికీ దక్కిన గౌరవం. నేను చేసే చిన్నచిన్న సేవా కార్యక్రమాలకు గుర్తింపు రావడం సంతోషంగా ఉంది. ఇకముందు మరింత శక్తి, సమయాన్ని ప్రజా సేవకు అంకితం చేస్తాను" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు సాహితీ, సాంస్కృతిక ప్రముఖులు ఆమెను అభినందించారు. కార్యక్రమం ముగింపులో గోవిందమ్మ గారిని పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# నూతన వధూవరులు లను ఆశీర్వదించిన MLC ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్..



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలగందుల రమణ, సంధ్య ఆహ్వానం మేరకు వారి ద్వితీయ పుత్రుడు కార్తికేయ w/s యశస్విని వివాహ మహెూత్సవం లో పాల్గొని నూతన వధూవరులు లను ఆశీర్వదించి ఇరు కుటుంబాలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతత పై అవగాహనా కార్యశాల




పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

గీతం హైదరాబాదు క్యాంపస్‌లోని గిట్ హబ్ (విద్యార్థుల నేతృత్వంలోని టెక్ కమ్యూనిటీ) క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం "గిట్ సెట్ గో" పేరిట అధునాతన సాంకేతికతలపై అవగాహనా కార్యశాల నిర్వహించారు. విద్యార్థులే తమ తోటి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. సైద్ధాంతిక అవగాహనకే పరిమితం కాకుండా ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం, పాల్గొనే విద్యార్థులు తమ వ్యక్తిగత ప్రాజెక్టులలో గిట్‌ను సమర్థవంతంగా ఉపయోగించేందుకు, అలాగే ఓపెన్ సోర్స్ కమ్యూనిటీలకు తోడ్పడటానికి సాధికారత కల్పించడమే ఈ కార్యశాల ఉద్దేశ్యంగా పేర్కొన్నారు నిర్వాహకులు. వెర్షన్ కంట్రోల్ సిస్టమ్స్ (డీసీఎస్) పరిచయం, సహకార సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో వాటి ప్రాముఖ్యత వివరాలతో కార్యక్రమం ప్రారంభ మైంది. అనంతరం గిట్ ఇన్‌స్టాలేషన్, కాన్ఫిగరేషన్, రిపోజిటరీ సృష్టి, క్లోనింగ్ వంటి అంశాలను ప్రాక్టికల్ డెమో ద్వారా వివరిస్తూ మార్గనిర్దేశం చేశారు. తరువాత ఫోర్కింగ్, షేర్డ్ రిపోజిటరీలతో పనిచేయడం, గిట్ హబ్ ద్వారా విద్యార్థి అభివృద్ధి సాధ్యసాధనలపై అవగాహన కల్పించారు. సీఎస్ఈ మూడో ఏడాది విద్యార్థులు సాయి గురు, హర్ష ప్రధాన శిక్షకులుగా వ్యవహరించారు. దాదాపు 40–50 మంది విద్యార్థులు పాల్గొని అధునాతన సాంకేతిక అంశాల పై లోతైన అవగాహనను పొందారు.

# వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పెర జానకిరాములు కుటుంబ వేడుకలో ఘనంగా వివాహ మహెూత్సవం ఖమ్మం కార్పొరేషన్ పరిధి లోని 51వ డివిజన్, బురహాన్‌పురం ప్రాంతానికి చెందిన ముదిరాజ్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పెర జానకిరాములు – ఉమా రాణి దంపతుల ప్రథమ పుత్రుడు కార్తీక్ సాయి మరియు సాయి స్నేహ గార్ల వివాహ మహెూత్సవం ఈరోజు ఖమ్మంలోని శ్రీ హర్ష కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు, సామాజికవేత్తలు, ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గాభవాని ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కలిసి వివాహ వేడుకలో పాల్గొన్న ఆయన, దంపతులకు సుఖసంతోషపూర్వకమైన గృహస్థాశ్రమం కలగాలని కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,స్నేహితులు, బంధు మిత్రులు పాల్గొని వివాహ వేడుకను విజయవంతం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఆనంద వాతావరణంలో సాగింది.

## పీవీకే 5 మైన్‌లో పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం ఏరియా, వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్.





కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి:-పీవీకే 5గనిలో సుదీర్ఘ కాలం పనిచేసి రిటైర్మెంట్ అయిన కార్మికులు కన్నయ్య బ్యాంక్స్ మెన్, అక్తర్ పాషా సన్మాన కార్యక్రమంలో గనిమేనేజర్ శ్యామ్ ప్రసాద్ మరియు ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పాల్గొన్నారు. రిటైర్మెంట్ అవుతున్న కార్మికులకు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయుసి యూనియన్ తరుపున ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్బంగా ఎండీ రజాక్ మాట్లాడుతూ, సింగరేణి కంపెనీలో సుదీర్ఘ కాలం పనిచేసి ఈ రోజు రిటైర్డ్ మెంట్ అవుతున్న కార్మికులు శేష జీవితం ఆయురారోగ్యాలతో తో జీవించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వరరావు, సీతారామరాజు, చిలక రాజయ్య,టీ నాగార్జున, వి రాహుల్, నామాల శ్రీనివాస్, భూక్య శ్రీరామ్ వల్లలా. సాంబమూర్తి, కొమ్ము సాంబయ్య, ఎన్ శంకర్, వై శంకర్,హుస్సేన్, అఖిల్,రామ్మోహన్,గట్టు శ్రీనివాస్,సాయి సూర్య తేజ, తదితరులు పాల్గొన్నారు.

## షీ.టీం.అవగాహన సదస్సు

- షీ.టీం.ఇంచార్జ్ ఎస్.ఐ.లావణ్య







పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మండలం నిమ్మలపల్లి గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులకు షీ.టీం. అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ. టీం.ఇంచార్జి ఎస్సై లావణ్య మాట్లాడుతూ, మహిళల భద్రత ఆన్లైన్ మోసాల పై యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని,వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ. టీం. నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని,సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లిదండ్రులు తీసు కోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ. టీమ్. సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, సింధు కరస్పండెంట్ శోభరాణి ప్రిన్సిపాల్ వాణి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్‌లో లైసెన్స్ ఒకరిది నిర్వహణ మరొకరిది

- ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు
- రోగులపై ధరల బాదుడే బాదుడు
- అవగాహన లేని బాలున్ని పెట్టి మందుల అమ్మకాలు
- షాపుల్లో బినామీల దందా.. కానరాని ఫార్మసిస్టు
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- నామమాత్రంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు

నార్సింగి అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలో ప్రజల ప్రాణాల ను కాపాడాల్సిన ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ,డ్రగ్ కంట్రోల్ శాఖ నిర్లక్ష్యం తో మండలంలో మెడికల్ షాప్ నిర్వహకుల ఆగడాలు మితి మీరు తున్నాయి. అర్హుల పేర్ల పై లైసెన్సులు పొంది అనర్హులు షాపులను నిర్వహిస్తున్నారు. డాక్టర్ రాసిన చీటి ఉంటేనే మందులు ఇవ్వాలి అన్న నిబంధన ఉన్నా ఎవ్వరు పాటించడం లేదు. కొందరు షాపు యజమానులు వైద్యుల అవతారం ఎత్తి ఇంజెక్షన్లు, సెలైన్లు ఎక్కిస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడటంతో పాటు జేబులు నింపుకుంటున్నారు.ఒక మెడికల్ షాప్




నిర్వాహకుడు అందరి కన్నా రెండు ఆకులు ఎక్కువ అన్నట్టు తన దుకాణంలో ఎలాంటి అవగాహన లేని ఒక బాలున్ని పెట్టి మందుల అమ్మకాలు సాగిస్తు న్నాడు. అవగాహన లేమితో ఒక మందు ఇయ్యాల్సిన చోట వేరే మందు ఇచ్చి జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత.పల్లెలలో ఎక్కువ శాతం ముసలివాళు ళ జ్వరానికి, నొప్పులకు మెడికల్ షేపుల పై ఆధార పడి ఉంటారు. నిబంధనలకు విరుద్ధమే అయినా అర్హత ఉండి కాస్తో కూస్తో ఔషధ పరిజ్ఞానం ఉన్న వారు మందులు ఇస్తేనే ఏమి జరుగుతుందో అన్న భయం ఉన్నా, కనీస పరిజ్ఞానం లేని వారు రోగులకు చికిత్స అందించడం, మందులు ఇవ్వడం ఎంత ప్రమాదకరమో అందరికీ తెలుసు. మండలంలో మందుల షాపులలో ఇంత జరుగుతున్నా సంభందిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం, ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మెడికల్ షాప్ నిర్వహకులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారిని చంద్రకళ ను వివరణ కోరగా

మండల కేంద్రంలో ఇప్పటివరకు తనిఖీలు చేయలేదని, సెప్టెంబర్ నెలలో మండల పరిధిలోని శంకాపూర్ లోని దుకాణాన్ని తనిఖీ చేశామని తెలిపారు. అట్లాగే డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ లైసెన్సు ఉంటేనే మెడికల్ షాప్ నిర్వహించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. త్వరలోనే మండల వ్యాప్తంగా అన్ని దుకాణాల ను తనిఖీ చేస్తామని తెలిపారు.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ, పరతోష్ పంకాజ్, అదనపు కలెక్టర చంద్రశేఖర్, (స్థానిక సంస్థలు )2కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు

సంగారెడ్డి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి..

శుక్రవారం రాష్ట్రీయ ఏకతా దివాస్ (రాష్ట్ర ఐక్యతా దినోత్సవం), సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ - 2కే రన్" ను ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయము నుండి ఐబీ వరకు 'రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. వల్లభాయ్ పటేల్ గారి పోరాట పఠిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారు, వల్లభాయ్ పటేల్ గారు రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషి, నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ గారు ఆయనకు "సర్ధార్" బిరుదును ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారితో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాటపఠిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది అన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడి కి ఘననివాళులు అర్పిస్తూ, జాతీసమైక్యతకు పున రంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే






నిజమైన నివాళి అని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్.

దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషిచేసి ఉక్కుమనిషిగా పేరుగాంచిన దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహద పడుతుందన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు పలు రకాలుగా ఉన్నప్పటికీ వారి ఆచార, వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంగా జీవిస్తున్నా మన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఒక్కతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర ఐక్యతకు పాటుపడిన గొప్ప నాయకుడనీ, ఉక్కు మనిషిగా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకార్థం గుజరాత్‌లోని నర్మదా నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎతైన 182 మీటర్ల విగ్రహాన్ని నిర్మించడం జరిగింద న్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భం లో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్‌లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించు కున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చు కోవాలన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఈ 2కే రన్‌లో సంగారెడ్డి పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రన్ ను విజయ వంతం చేయడం జరిగింది.

# ఆరోగ్యశాఖ మంత్రి హామీ వట్టిదేన

- వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్ అజయ్

వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక అక్టోబర్ 31

తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు అజయ్, మండల అధ్యక్షులు. శంకర్ లు ఆవేదన. అమరచింత లోని ప్రభుత్వదవాఖాన ను పీహెచ్ గా మార్చుతు 24గంటల్లో GO ఇస్తానన్నా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారు 6నెలల క్రిందట హాస్పిటల్‌ను సందర్శించి హామీ ఇచ్చి అమలు చేయకపోవడం ఏమిటని విమర్శిం చారు. అమరచింత లోని ప్రభుత్వదవాఖాన ను సంఘం ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం అయన మాట్లాడుతు. అమరచింత మున్సిపాలిటీ తో పాటు మండలకేంద్రం అయినప్పటికీ. ప్రభుత్వవైద్యం



ప్రజలకు 24. గంటలపాటు అందుబాటులో లేక పోవటం విడ్డురమని విమర్శించారు. మక్తల్ మ్మెల్యే. మంత్రి పదవి వరించి 4నెలలు అవుతున్న అమరచింతలోని ప్రభుత్వదవాఖానను అప్ గ్రేడ్. నకు చొరవచూపడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజు సాయంత్రం 4వరకే డాక్టర్ లు వుంటున్నారని. రాత్రి పూట అనారోగ్య సమస్య లు వస్తే. 6కమ్ దూరంలోని ఆత్మకూరుకు వెళ్లాల్సి దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్యారు. పేరుకే మున్సిపాలిటీ మండలకేంద్రాలుగా అమరచింత ఉన్నదని సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం మరియు మంత్రులు విస్మరించటం తగదని అన్నారు. మంత్రుల స్థాయిలో హామీలు ఇచ్చిన అమలు కాక పోవడం ఏమిటని విమర్శించారు. ఇప్పటి కైనా అమరచింత లోని ప్రభుత్వదవాఖాన ను వెంటనే పీహెచ్‌గా మర్చి వైదులు 24గంటలు అందుబాటులో వుండే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మహిముదాబేగం. ఆనంద్. రాంమ్మూర్తి నసిర్. రాజు. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కరాటే వేణు కుటుంబం

- వివేక్, అభిషేక్‌తో కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వేణు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు ఖమ్మంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఖమ్మం యువ నాయకుడు కరాటే వేణు తన ఇద్దరు కుమారులు వివేక్, అభిషేక్ తో కలిసి కార్యక్రమానికి హాజరై మంత్రి కి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ "పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన నాయకుడు. ఆయన ప్రజా సేవా తపన అందరికీ ఆదర్శం. ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అన్నారు. వివేక్, అభిషేక్‌లు కూడా తమ తండ్రితో కలిసి పాల్గొని మంత్రి కి శుభాకాంక్షలు తెలపడం విశేషం. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి

**- విజిలెన్స్ మనందరి బాధ్యత**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 31తెలంగాణ పత్రిక

సర్దార్ వల్లభాయ్ పటేల్ నూటయాభైవ జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్), రాజనీతి శాస్త్ర విభాగం జాతీయ పోషకాహార సంస్థ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక విజిలెన్స్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు విజిలెన్స్ (జాగురుకత) మన అందరి బాధ్యత అన్న ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా జరుగుతున్న విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో యువత ముందుండాలని పేర్కొన్నారు. సర్ధార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించారు సీనియర్ శాస్త్రవేత్త డా.పి. సూర్య నారాయణ మాట్లాడుతూ దేశ ఆర్థిక రాజకీయ సామాజిక పురోగతికి అవినీతి ప్రధాన అవరోధమవు



తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పౌరులు ప్రైవేట్ రంగం అందరూ అవినీతి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్ అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ పోషకాహార సంస్థ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్) విస్తరణ శిక్షణా విభాగం నుండి సీనియర్ శాస్త్రవేత్తలు డా.పి. సూర్య నారాయణ డా.ఎం.మహేశ్వర్ డా.సిల్వియా ఫెర్నాండెజ్ సాంకేతిక అధికారులు స్వర్ణలక్ష్మి, డా.వాహిని, అతుల్ కుమార్, కుమారి విభాశ్రీ లు అవాహన కల్పించే




లఘునాటికలను ప్రదర్శించారు విద్యార్థినీ విద్యార్థులకు అవినీతి సివిసి అంశంపై క్విజ్ వ్యాసరచన, నినాదాల రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పి ఓ జె.విశ్వనాథ్ కుమార్ రాజనీతి శాస్త్ర సహాయాచార్యులు పి.విజయ్ కుమార్, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్.యమునారాణి డా.వి.శ్రీనివాసరావ్, డా.ఆర్ చంద్రసాగర్ డా.పి వెంకటేశ్వర్లు ఎం. స్రవంతి ఎల్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# సర్ధార్ ఉక్కుసంకల్పం వల్లే ఆకలికేకలు తప్పాయి

**- ముస్లీం రజాకర్ల మెడలువంచిన ధీశాలి**
**- తెలంగాణాకు ఊపిరిలూదిన నిజమైన భారతరత్న**
**- బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శీ పల్లె సదానందం**

పెద్దపల్లి, ఆర్సి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

దేశప్రజల్లో ఐక్యతకోసం 560 సంస్థానాలను దేశంలో విలీనం చేయడంలో సర్ధార్ చూపిన చొరవ సాటిలేనిదని, భారతదేశ సార్వభౌమత్వానికీ ఆయన చేపట్టిన సాహసోపేత సంస్కరణలు మహత్తరమైన ఫలితాలను చూపించాయని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. భారతరత్న సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.



ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, దేశం సుభిక్షంగా ఉండడానికి ఆయన చేసిన త్యాగం, కార్యదీక్ష, పట్టుదల నేటితరానిని అందించే పనిని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. దేశాన్ని ఒక్కటి చేయాలన్న ఆయన సంకల్పానికి విరోధులుగా మారిన ముస్లీం రజాకర్ల మెడలువంచి తెలంగాణా ప్రాంతానికి స్వేచ్ఛా వాయువులను ప్రసాధించిన ధీశాలిగా అభివర్ణించారు. దేశానికి పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన చాటిచెప్పిన స్వచ్ఛత, సుపరిపాలన తమ ప్రభుత్వానికి ఆదర్శమని సర్ధార్ పటేల్ 150వ జయంతి ఉత్సవ జిల్లా కన్వీనర్ భూషణవేన శ్రీనివాస్ తెలిపారు. అంతకుముందు సర్ధార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటి కన్వీనర్ అక్కపల్లి క్రాంతి కుమార్, పర్స సమయ్య, ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రదరరెడ్డి, పెండ్యాల కుమార్, మొహమ్మద్ ఫహీం, మోర మనోహర్, జెట్టి రాజు, సంపత్, మంథని కృష్ణ, రేవెళ్ళి సందీప్, కుక్క వంశీక్రిష్ణ, బంద కరుణాకర్, నూనేటి వెంకటేశం, వేల్పుల లక్ష్మినారాయణ, మిట్టపల్లి వెంకటేశం, శ్రీను, లక్ష్మణ్, శంకర్, పొన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఒడితల ప్రణవ్

**- రైతు ప్రభుత్వంలో రైతులను ఆదుకుంటాం**
**- హుజురాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలలో ఎరియల్ సర్వే**
**- ప్రభుత్వానికి ఇప్పటికే ప్రాథమిక నివేదిక అందజేశాం**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (అక్టోబర్ 31)

మొంథా తుఫాన్ ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక అంచనా పంపించామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తెలియజేశారు. శుక్రవారం రోజునా కమలాపూర్ మండల పరిధిలోని అంబాల, కమలాపూర్, బత్తివాని పల్లి- కమలాపూర్, ఉప్పల్ - దేశరాజ్ పల్లి, కన్నూరు గ్రామాలలో పంట నష్టం జరిగిన ప్రాంతాలను, రోడ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు.కోతకు వచ్చిన సమయంలో ఇలా జరగడం బాధాకరమని,ఇప్పటికే ఐకెపి సెంటర్లలో కొనుగోలు ప్రారంభించామని,ప్రభుత్వం రైతులపట్ల



చిత్తశుద్ధిగా ఉందని అన్నారు. శుక్రవారం రోజున వరంగల్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించాలని కోరామని,పూర్తిస్థాయి నివేదిక ఆధారంగా మొంథా తుఫాన్ నష్టంపై ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందజేస్తామని తెలియజేసారు.పలువురు రైతులు ప్రణవ్ ను చూడగానే కన్నీరు పెట్టుకోగా అండగా ఉంటామని అధైర్య పడవద్దు అని భరోసాను అందించారు. అధికారులతో ఫోన్ లో మాటాడుతూ తుఫాన్ నష్టంపై అంచనా వేసి యుద్ధ ప్రాతిపదికన



తెగిన కల్వర్టులు, రోడ్‌లను మరమ్మతు చేపట్టాలని, మిల్లర్లు సకాలంలో వడ్లు కొనుగోలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా "మౌటం కుమార స్వామి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్,పుల్ల శోభన్, బాలసాని రమేష్, పోడేటి బిక్షపతి, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, తడక శ్రీకాంత్, కేత్తే విజేందర్, మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ధాన్యం దళారులకు అమ్ముకొని మోసపోవద్దు**
**- తహశీల్దార్ సరిత**

మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 31, తెలంగాణ పత్రిక

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు రు. 500 బోనస్ పొందాలని తహశీల్దార్ సరిత, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో మునగాల ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరాఖత్ గూడెం గ్రామానికి



చెందిన రైతులు ఒక సంఘంగా ఏర్పడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ధాన్యం కొనుగోలు కేంద్రంను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సెంటర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధన మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు అమ్ముకొని మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఏవో రాజు, ఏఈఓ మహిత, ఆర్ఐ. రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలే సామేలు, ఓరుగంటి రవి, కిషన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, ముసుకుల సైదిరెడ్డి, రణబోతు వీరారెడ్డి, మోహన్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు అజయ్ కుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సురేష్

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 31 ( తెలంగాణ పత్రిక )

మైభారత్ ఆధ్వర్యంలో పెద్దపల్లి గవర్నమెంట్ ఐటిఐ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ హెూరా హురిగా జరుగుతున్నాయి , ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లాలోని వివిధ మండలలో చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడాకారులు దాదాపుగా 300 మంది పాల్గొన్నారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ డిస్టిక్ యూత్ ఆఫీసర్ రాంబాబు వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ




ముత్యాల రవీందర్ కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కరుణాకర్ రెడ్డి స్వామి పాల్గొన్నారు. అనంతరం వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు, సైకాలజిస్ట్ భూమేష్ విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు ,పోటీలో భాగంగా కబడ్డీ క్రీడా పోటీలకు వాలీబాల్ 20 జట్లు కబడ్డీ 18 జట్లు, మహిళా విభాగంలో కబడ్డీ 10 జట్లు ,వాలీబాల్ 6 జట్లు పాల్గొన్నాయి, ఈ కార్యక్రమంలో మై భారత్ పెద్దపల్లి యువజన వాలంటరీ మహేష్ యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక నితిన్ రాకేష్ రాహుల్ శేఖర్ ఇర్ఫాన్ ఇలియాస్ , పీడీలు సునీల్ కుమార్ రాజశేఖర్ రవితేజ చందు తదితరులు పాల్గొన్నారు,

# పెబ్బేరు పట్టణంలో రహదారుల పై అక్రమ నిర్మాణాలు

**-పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు - స్థానికులు ఆందోళన**

వనపర్తి జిల్లా అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సుభాష్ చౌరస్తా వద్ద రోడ్డు పైన నిర్మాణం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. వివరాల్లోకి వెళ్తే, ఆ ప్రాంతానికి చెందిన గుంద్రాతి ఎల్లన్న గౌడ్ తండ్రి: పార్వతయ్య గౌడ్ తన ఇంటి వద్ద మున్సిపాలిటీ అధికారులు చూపిన హద్దులను అతిక్రమించి, రోడ్డు పైన రింగు మెట్లు నిర్మించుకున్నట్లు తెలిసింది. దీంతో ఆ మార్గం గుండా వెళ్లే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి విస్తీర్ణం తగ్గిపోవడంతో ట్రాఫిక్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. ఈ విషయంలో అదే ప్రాంతానికి చెందిన గుంద్రాతి నరసింహ గౌడ్ తండ్రి లచ్చన్న గౌడ్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నదేమనగా "రోడ్డుపై నిర్మించిన రింగు మెట్ల వలన రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. అలాగే సినిమా టాకీస్ రోడ్డుపై అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలు కారణంగా తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లే వాహనాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ప్రతిరోజూ ట్రాఫిక్ జామ్‌లు జరుగుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనుక మున్సిపల్ అధికారులు తక్షణమే పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని" విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఇందిరగాంధీ వర్ధంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ వర్ధంతి సందర్భంగా, వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, పట్టణ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. రసూల్, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెం వీరస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ, మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్ గౌడ్, సూర గంగయ్య, మాదాసు రమేష్, సమ్మెట శ్రీనివాస్ గౌడ్, భీమగాని శ్రీనివాస్ గౌడ్, పేరాల సురేందర్, తంగెళ్లపల్లి సునీల్, పట్టణ యూత్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు, రాసమల్ల రాములు, తంగెళ్లపల్లి కృష్ణ, సాజహాన్, దోమ ఉపేందర్, పత్తెం వెంకన్న, చాంద్ పాషా, కత్తి అశోక్, బత్తుల వెంకన్న, అమరాజు సాంబయ్య, కొట్టెం ముఖర్జీ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి



నార్సింగి అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో శుక్రవారం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గోవర్ధన్ మాట్లాడుతూ సామాజిక,రాజకీయ, సాంస్కృతిక,ఆర్థిక రంగాల్లో రాణించిన ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. ఆమె స్ఫూర్తి తో ముందుకు సాగుతామన్నారు.ప్రపంచంలోనే ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరు పొందారని తెలిపారు. దేశం సురక్షితంగా ఉండాలని ఉగ్రవాదుల తూటాలకి ఇందిరా గాంధీ బలయ్యారన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న హయాంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చెప్యాల బాలాజీ,గజవెల్లి లక్ష్మీనర్సింలు,సంధిగారి జయరాం గౌడ్,చెప్యాల శ్రీనివాస్,శ్రీరామ్ మల్లేశం,యూత్ నాయకులు సంధి గారి బాలకృష్ణ గౌడ్,చెప్యాల విజయ్ కుమార్,ప్రభాకర్ లక్ష్మణ్ నర్సింలు,మల్లయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## రెండు గ్లాసుల పద్ధతి మానుకోవాలి

-తాసిల్దార్‌దత్తారెడ్డి.



రేగోడు తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

రెండు గ్లాసుల పద్ధతి మానుకోవాలని తాసిల్దార్ దత్త రెడ్డి, ఎస్సై పోచయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పోచారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి, గ్రామ బహిష్కరణ మానుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కందుకూరి గణేష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు అక్టోబర్ 28 29 30 తేదీలలో వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగినవి ఈ రాష్ట్ర మహాసభలలోపి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కందుకూరి గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గణేష్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య సాధన కోసం పోరాటం చేస్తారని సమ సమాజం కోసం దోపిడి పీడన అనిచివేత లేని మహోన్నత విలువలు కలిగిన సమాజం కావాలని కులమత బేధాలు లేకుండా అందరికీ సమానమైన విద్య అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఫ్యూచర్ క్యాలెండర్ ఆవిష్కరణ

-జాతీయ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండు వినోద్

(వినోద్ ఫౌండేషన్)ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 31



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలంలో వినోద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫ్యూచర్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు అన్ని పాఠశాలలో వినోద్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు 300 ఫ్యూచర్ క్యాలెండర్ అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఫ్యూచర్ క్యాలెండర్లో విద్యార్థులు మంచి చదువును ఒక కెరియర్ క్యాలెండర్ రూపంలో మలుచుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి మండల అధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్ ఉపాధ్యక్షులు ఎక్కాల దేవి చంద్రం బీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నిజాయితీ

-మహిళకు హ్యాండ్ బ్యాగ్ అప్పగింత

వేములవాడ, అక్టోబర్, 31, తెలంగాణ పత్రిక.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ కౌంటర్ కేంద్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి నిజాయితీ చాటుకున్నాడు. వివరాల్లోకెళితే కంది కట్కూర్ కు చెందిన భక్తురాలు రాజన్న ఆలయంలో శుక్రవారం దర్శనార్థం వచ్చింది. దర్శనం అనంతరం లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసిన అనంతరం హ్యాండ్ బ్యాగ్ అక్కడే మరిచిపోయింది. గమనించిన కాంట్రాక్టు ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి హ్యాండ్ బ్యాగ్ ను భక్తురాలికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. దీంతో హ్యాండ్ బ్యాగ్ అప్పగించిన ఉద్యోగికి భక్తురాలు ధన్యవాదాలు తెలిపింది.

## పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి గా మందుల సైదులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



ఈ నేల 28,29,30, తేదీ లో 3రోజుల పాటు పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించుకోడం జరిగింది మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర నూతన కమిటీ ని పి డి ఎస్ యూజాతీయ నాయకులు విజయ్ కన్నా ప్రకటించరు నూతన రాష్ట్ర కమిటీ లో తెలంగాణా రాష్ట్ర కోశాధికారి మందుల సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మందుల సైదులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలన్నారు విద్య రంగ సమస్యలపై విద్యార్థుల హక్కులకై కృషి చేస్తానని అన్నారు.

## బోధన్ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహణ








తెలంగాణ దినపత్రిక : అక్టోబర్.31

బోధన్ పట్టణంలో శుక్రవారం రోజున రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఉదయము సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ఏసిపి శ్రీనివాస్ అద్వర్యంలో ఆచనపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు 2కె రన్ కార్యక్రమం ప్రారంభించారు..సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిగా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు ప్రభుత్వ అధికారులు స్థానిక పాఠశాల యూనియన్ అధ్యక్షులు రెవెన్యూ , పోలీస్ ,ఆర్టీవో, సిబ్బంది విద్యుత్ పురిపాలిక ఉద్యోగస్తులు స్థానిక ప్రజలను రన్ ఫర్ యూనిటీ పాల్గొని అంబెద్కర్ చౌరస్తా నందు జాతీయ గీతాన్ని అరపించారు. ఈ కార్యక్రమం సందర్బంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మాతో మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జన్మదిన పురస్క రించుకొని దేశంలో అన్ని రాష్ట్రా లోని జిల్లా వ్యాప్తంగా యూనిటీ ఆఫ్ రన్ నిర్వహించారని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో ఉన్న అన్ని సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనంలో ముఖ్య పాత్ర వహించారు. భారత ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ ని ఉక్కుమనిషి అనే బిరుదుతో గౌరవించిందని అన్నారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ అధికారులకు ప్రజలకు బోధన్ సబ్ కలెక్టర్ ఎసిపి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మామతో ఎమ్మార్వో విటల్. ఎసిపి శ్రీనివాస్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ, ఆర్టీవో ఇన్స్ పేక్టర్ శ్రీనివాస్, పురిపాలక కమిషనర్ కృష్ణ యాదవ్,విద్యుత్ ఉద్యోగస్తులు రెవెన్యూ, పురపాలక, సిబ్బంది ఇందురు మోడల్ స్కూల్ కొడాలి కిషోర్ కుమార్, విద్యా వికాస్ జూనియర్ కాలేజ్ శ్రీనివాస్ రావు, ట్రస్మా సంస్థల. అధ్యక్షులు హరి, విద్యార్థులు పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత కోసం ర్యాలీ నిర్వహించిన పోలీసులు

మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



కేంద్ర ప్రభుత్వం వల్లభాయ్ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలలో భాగంగా జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా మునగాల పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించి అనంతరం ఫ్లైఓవర్ దగ్గర హాజరైన ప్రజలు, పిల్లలనుద్దేశించి మాట్లాడారు. మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమైక్యత కోసం వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్, ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, ప్రజ్ఞ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, గ్రామ యువత, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

-సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ.

-ఈ కార్యక్రమం లో విద్యార్థులు, యువత, ప్రజలు,క్రీడాకారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

వేములవాడ, అక్టోబర్,31, తెలంగాణ పత్రిక.






సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా టుకే రన్ నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్బంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం,రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాజశేఖర్, సతీష్, రమేష్,ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోటగిరి పోలీస్ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.





కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని కోటగిరి పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం 2కే రన్ నిర్వహించి కార్యక్రమాన్ని కోటగిరి ఎస్సై సునీల్ ప్రారంభించారు. కోటగిరి అంబేద్కర్ చౌరస్తా నుండి బోధన్ వెళ్లే హెచ్.పీ పెట్రోల్ బంక్ వరకు మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాల విద్యార్థులు పోలీస్ సిబ్బంది 2కే రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సునీల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బర్ల మధు మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల పి ఈ టి విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుతోనే భవిష్యత్తుకు భద్రత : పి. ప్రావీణ్య సంగారెడ్డి జిల్లా కలెక్టర్

-సేంద్రీయ సాగు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్

సంగారెడ్డి అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి





సేంద్రియ పద్ధతిలో పంటల సాగుతోనే భవిష్యత్తుకు భద్రత భద్రత ఉంటుందని ప్రాచీన పంటల సాగు ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ఝరాసంగం మండలంలోని బిడెకన్నె గ్రామంలో అరణ్య అగ్రికల్చరల్ ఆల్టర్నేటివ్స్-లీడ్ నేచరల్ ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృషి సఖి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలంగా, ఆరోగ్యానికి మేలు చేసే పంటల కోసం సేంద్రియ సాగు అత్యంత అవసరం అన్నారు. మన తాతలు సాగు చేసిన సాంప్రదాయ పంటలను తిరిగి అభివృద్ధి చేసేందుకు కృషి సఖి మహిళలు ముందుండాలి అని పేర్కొన్నారు. ఈనెల 27 నుండి 31 వరకు ఐదు రోజులపాటు జరిగిన ఈ శిక్షణలో నారాయణఖేడ్, రాయకోడ్, జహీరాబాద్ డివిజన్లకు చెందిన మొత్తం 15 మండలాల కృషి సఖి మహిళలు శిక్షణలో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విత్తన పరిరక్షణ, స్థానిక జీవావరణానికి అనుగుణమైన పంటల సాగు వంటి అంశాలపై నిపుణులు కృషి సఖి మహిళలకు అవగాహన కల్పించారు. చివరి రోజున శిక్షణ పూర్తి చేసుకున్న కృషి సఖి మహిళలకు కలెక్టర్ ప్రావీణ్య సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, వ్యవసాయ అధికారి ప్రేమలత, జహీరాబాద్, ఆర్‌డిఓ దేవుజా,సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, స్థానిక తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మంజుల, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, అరణ్య సీఈఓ పద్మ, LNFI నోడల్ ఆఫీసర్ స్నేహా, వివిధ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి కళారూపాలు ప్రజల పక్షాన నిలిచే పోరాట ఆయుధాలు

**-ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు.**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 31**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో సంగెం లో ప్రజానాట్యమండలి జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి వలిగొండ మండల కేంద్రంలోకరపత్రం ఆవిష్కరణ ప్రజానాట్యమండలి కళారూపాలు ప్రజల పక్షాన నిత్యం పోరాడే పోరాట ఆయుధాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. సంగెం గ్రామంలో నవంబర్



9,10 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రజానాట్యమండలి జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ అలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజానాట్యమండలి గత కాలం నుండి కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తుంది.అదే స్ఫూర్తితో నేడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల మీద ప్రజలపై ప్రభుత్వాలు మోపే భారాల మీద ప్రజానాట్యమండలి గొంతు విప్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి మండల అధ్యక్షులు రుద్రపల్లి రామలింగం,ఈర్ల రమేష్ డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ధ్యానబోయిన యాదగిరి,కవిడే సురేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తేదారిపై న్యాయమూర్తి దుర్గం గణేష్ అసహనం

**ఓదెల అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**

ఓదెల కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినిలు నిద్రించే అదనపు గదుల నిర్మాణంలో సంబంధించిన గుత్తేదారు అలసత్వం వహిస్తున్నారని తెలవడంతో శుక్రవారం కస్తూర్బా పాఠశాలను సందర్శించిన. సుల్తానాబాద్ సీనియర్ సివిల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ జడ్జి దుర్గం గణేష్ ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి పాఠశాలపై విద్యార్థినులకు నిద్రించే నూతన గదిని పరిశీలించారు అదేవిధంగా భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజు పెట్టే మెనూ పెడుతూ ఉన్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ పాఠశాలలు మౌలిక వసతులు ఎలా ఉన్నాయి అని అడిగినప్పుడు విద్యార్థినిలు నిద్రించడానికి సరైనటువంటి ది లేక ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడిందని పైన విద్యార్థినిలు నిద్రించే అదనపు గదులు నిర్మాణం



ఎలాంటి పురోగతి లేదని రాత్రి. వేళలో అయితే క్లాస్ రూమ్ లో టేబుల్స్ మొత్తం బయటపెట్టి నిద్రిస్తున్నామని దీనిపై ఎన్నిసార్లు గుత్తేదారికి మరియు అధికారులకు చెప్పిన ఎలాంటి పురోగతి కనబడలేదని విద్యార్థినులు ఆవ పోయారు అదే కాకుండా దానిపై నుండి నీరు కిందికి వస్తున్నాయని క్లాస్ రూములలో చదువుకోవడానికి ఇబ్బందిగా ఉందని పడుకోవడానికి కూడా కష్టంగా ఉంటుందని తెలపడంతో వెంటనే గుత్తేదారి పై అసహనం వ్యక్తం చేశారు అదేవిధంగా దీనికి



సంబంధించిన ఇంజనీర్లు చేరవాణితో మాట్లాడుతూ నిద్రించే గదులను త్వరగతిన పూర్తి చేయాలని అదేవిధంగా విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేయాలని వచ్చే చిల్డ్రన్స్ డే వరకు పూర్తి చేయకపోతే గుత్తేదారిపై మరియు సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు న్యాయమూర్తి వెంట స్థానిక ఎస్సై దీకొండ రమేష్ కస్తూర్బా పాఠశాల ఎస్ఓ జ్యోతి మరియు ఉపాధ్యాయులు ఉన్నారు.

# దేశ సమైక్యతకు స్ఫూర్తిగా 2కె యూనిటీ రన్

**-మండల తహసిల్దార్ అనుపమ రావు...**

**వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 31 ( తెలంగాణ పత్రిక).**

దేశ సమైక్యతకు స్ఫూర్తిగా 2కె యూనిటీ రన్ ను సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని నేషనల్ యూనిటీ డే గా జరుపుకోవడం సంతోషదాయకమని మండల తహసిల్దార్ అనుపమ రావు అన్నారు.వీణవంక మండల పోలీసుల ఆధ్వర్యంలో వీణవంక నుండి నర్సింగాపూర్ వరకు శుక్రవారం ఉదయం 2కె యూనిటీ రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ హాజరై, జెండా ఊపి యూనిటీ రాన్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో లింగ, ప్రాంత, బాషా, ఆర్థిక అసమానతలు లేకుండా దేశంలో ప్రజలందరూ సమానత్వం మెలగాలని, దేశ



ప్రజలందరూ కులమతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వంలో కలిసిమెలిసి ఉండాలని, ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సమానులేనని, అందరికీ హక్కులు, విధులు సమానంగా వర్తిస్తాయని, దేశ సంరక్షణలో ప్రజలంతా ముక్తకంఠంతో ముందడుగు వేయాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ పౌరులకు జాతీయ సమైక్యత, పౌరుల ఐక్యతపై సూచించిన నియమాలు పాటించి, దేశ సంరక్షణలో ప్రతి ఒక్క



పౌరుడు భాగస్వామ్యం కావాలని, దేశ ఆర్థిక ప్రగతి, అభివృద్ధి దేశ ప్రజల చేతుల్లో ఉంటుందని, దేశ అభివృద్ధిలో ముందడుగు వేయడానికి మన వంతు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ నిజాముద్దీన్, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్,మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, పార్టీల నాయకులు, యువకులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు సంతోషంగా పాల్గొన్నారు.

# పంట నష్ట తీవ్రతను పరిశీలించిన బిజెపి శ్రేణులు

**- రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా యోజన అమలు చేయాలి**

**- మండల బిజెపి అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి**

**ఆత్మకూరు: అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక):**

మోంథ తుఫాన్ ప్రభావంతో ఆత్మకూరు,కామారం,తిరుమలగిరి పలు గ్రామాలలో శుక్రవారం నీట మునిగిన నష్టపోయిన రైతన్నల వరి,పత్తి పంటలను బిజెపి ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగింది కావున నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ప్రధానమంత్రి ఫసల్ భీమా



యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు. ఇటీవల మొంథా తుపాన్ కారనంగా లిఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని తెలిపారు. దానివల్ల నష్టపోయిన రైతులకి తక్షణ సాయం అందుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెచ్చారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య భూత్ అధ్యక్షులు బూర దశరథం భయ్యా శ్రీనివాస్ కుక్కల కుమారస్వామి బూర రామనాథం టెంకురాల రామారావు దూధాటి తిరుపతి మాసంపెల్లి రాజేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**సంగారెడ్డి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**

**న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం రాయకోడు గ్రామం తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ కూతురు విహా వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. నూతన వధూవరులను ఆశీర్వదించి మంత్రిత్వ పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వివిధ పార్టీల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు జెడ్పిటిసిలు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**ముధోల్:31అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని గాంధీ చౌక్ వద్దా సర్దార్ వల్లభాయ్ 150 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారతదేశంలో హెూం మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలను అందించారని అన్నారు. జన్మదిన సందర్భంగా ఏక్ దివాస్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. నిజం పరిపాలన తనదైన ముద్ర లో దేశానికి తెచ్చిన సేవలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ సర్పంచ్ బోయిడి అనిల్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు తాటివార్ రమేష్,గడ్డం సుభాష్, మైత్రి సాయినాథ్,లవన్,జంబుల సాయిప్రసాద్ తో పాటు తదితరులున్నారు.

# అధ్వానంగా మారిన హద్గాం రహదారి

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**- కనీస మరమ్మతులకు సైతం నోచుకోని వైనం**



**లోకేశ్వరం అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):**

ఇటీవలి కాలంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా రహదారులు అద్వానంగా మారాయి. చిత్రంలో కనిపిస్తున్న ఈ రహదారి మండలంలోని సేవాలాల్ తండా సమీపంలోని ఎక్స్ రోడ్ నుండి హద్గాం గ్రామానికి చేరుకోవడానికి గల మార్గం. సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు గల ఈ రహదారి గుంతల మయంగా మారటంతో ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులకు సంకటంగా తయారయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు కనీస మరమ్మత్తులు కూడా చేయించకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు,నాయకులు స్పందించి ప్రజల సౌకర్యార్థం రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానసిక వైఖరిపై అవగాహన



**గంబీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 31**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్పిఓ పాక ధర్మపురి ఆధ్వర్యంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ వారి సౌజన్యం లో సానుకూల మానసిక వైఖరి పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సానుకూల మానసిక వైఖరిని అలవర్చుకోవడం వలన జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ సచిన్ పరాగ్ జీవితంలో సక్సెస్ కావాలంటే ఎల్లప్పుడూ సానుకూల దృక్పధాన్ని అలవర్చుకోవాలని భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సానుకూల దృక్పథంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు జీవితంలో వైఫల్యం అనేది విజయానికి తొలిమెట్టుగా భావించాలన్నారు మనస్సుకు మెదడుకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ మనసుపై ఏకాగ్రత ఉంటే ఎలాంటి లక్ష్యనైనా సాధించవచ్చు అని మొబైల్ ఫోన్లు అధికంగా వాడడం మన కెరీర్ ఎలా దెబ్బతింటుందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం చెందిన డాక్టర్ ఉషారాణి, లలిత కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇన్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం ప్రభాకర్ ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు.వి.వాణి జే శ్రావణ్, ఆది విష్ణు, మనోహర్, శ్రీనివాస్,, కృష్ణ ప్రసాద్, జగన్నాథం తదితర అధ్యాపక అధ్యాపకేతల బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ముధోల్ లో ఘనంగా రాష్ట్రీయ ఏక్త దివాస్ వేడుకలు



ముధోల్:31అక్టోబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలను పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా 2కే రన్ ను నిర్వహించారు. ముధోల్ పోలీస్ స్టేషన్ నుండి కంటి ఆసుపత్రి వరకు యువకులు, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ..నిజాం రజాకార్లను తరిమికొట్టి స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యత చేసిన భారత దేశ తొలి హెూం మంత్రి మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. 2కే రన్ లో యువత పాల్గొన్న ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్ తోపాటు నాయకులు తదితరు పాల్గొన్నారు.

## సాలురా మండలంలో 3 కె. రన్ ఫర్ యూనిటీ విజయవంతం.

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 31





బోధన్ నియోజకవర్గ సాలూర మండలంలోని శుక్రవారం రోజున ఉదయం సాలూర మండల గ్రామీణ పోలీసులు రాష్ట్రీయ సమన్వయ దివాస్ దృష్ట్యా ఎమ్మార్వో నాగభూషణం రూరల్ ఎస్సై మచందర్ రెడ్డి ఆధ్వర్యంలో సాలూరా క్యాంప్ నుండి జాడి గ్రామం వరకు 3కె రన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ పోలీస్ సిబ్బంది, మండల గ్రామ ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగస్తులు, రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూలర్ ఎస్ఐ మచందర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ జయంతి స్ఫూర్తిగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించారని అన్నారు. దేశంలో ఉన్న సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేయడం సర్దార్ వల్లభాయ్ పటేల్ ముఖ్యపాత్ర వహించాడని అన్నారు. మండల ప్రాంతంలోని 3 కే రన్ విజయవంతం చేసినందుకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న మండల గ్రామ ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు, అధికారులకు, అందరికీ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## బోధన్ లో మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ పర్యటన

తెలంగాణ పత్రిక బోధన్. 31.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని స్ట్రీట్ లైట్ల పరిశీలించేందుకు యాదవ్ యాదవ్ ఏ ఇ శ్రీనివాస్ మునిసిపల్ సిబ్బంది రాత్రి అనూహ్య పర్యటన నిర్వహించారు ఈ సందర్భంగా. 24. 26. 27. 28. 36. వార్డులో ప్రధాన రహదారులు వెలుతురు పరిస్థితులను పరిశీలించారు వైర్ లో లోపాలను పాత బల్బులు వంటి సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరామర్శించాలని అధికారులకు ఆదేశించారు రాత్రివేళ ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి వీధి సరైన వెల్తురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పౌరులు చేసిన ఫిర్యాదును ప్రధానంగా తీసుకొని త్వరతరగతిని పరిష్కరిస్తామని అన్నారు ఆయన వెంట విద్యుత్ అధికారులు మునిసిపల్ సిబ్బంది ఉన్నారు

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ను కలిసిన నాయకులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 31)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన జాగిరి రమేష్, ఇందిరమ్మ ఇండ్ల పథకం లో ఇల్లు కట్టడం పూర్తి కావడం జరిగింది. తన నూతన గృహప్రవేశం కొరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ను కలిసి తమ నూతన గృహప్రవేశానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య, జాగిరి రమేష్, గంగాధర లక్ష్మణ్, ఉన్నారు

## ప్రతినెలా చివరి రోజు నా సివిల్ రైట్స్ ప్రోగ్రాం నిర్వహించాలి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 31:-.



(సివిల్ రైట్స్ ప్రోగ్రాంలో భాగంగా అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని సత్నంబర్ గ్రామంలో ఇంచార్జ్ తహసీల్దార్ జాదవ్ రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజునా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగిఉండాలని సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని పేర్కొన్నారు. ప్రతి నెలా చివరి రోజున గ్రామాలలో సివిల్ రైట్స్ కార్యక్రమాలను నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ అధికారులకు సూచించారు. నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక ఏర్పాటు చేయనున్న శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొన్ని ఆర్థికాభివృద్ధి సాధిం చాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా ఇచ్చి పర్యాటక ప్రాంతాలలో ఆర్థిక వనరులను కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోకస్ మన్నూర్ జిపిఓ అజీష్ ఖాన్, మోహన్, తోటి సిబ్బంది పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న షబ్బీర్ అలీ

కామారెడ్డి అక్టోబర్ 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రభుత్వ ఆది శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఎర్రగడ్డలోని పలు డివిజన్ లలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పలువురు నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి అనూహ్య స్పందన. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గుర్తు చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం జరిగింది. ప్రచారానికి వెళ్లి తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ గారికే వేసి తమ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఉత్సాహంగా సాగిన కార్యక్రమం

-జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31



జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ఐక్యత పరుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు న్యూ బస్ స్టాండ్, ఆర్డీవో చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్ మీదుగా మినీ స్టేడియం వరకు కొనసాగింది. అలాగే, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి అన్నారు. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి అన్నారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో,యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సి.ఐ లు రవి, కరుణాకర్, అలాగే ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోథ్ మార్కెట్ యాడ్లో చెత్త వ్యర్థాలు తొలగింపు

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 31 :-



బోథ్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను బొడ్డు గంగారెడ్డి బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తొలగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు ఇబ్బంది కలగనదని ఆలోచనతో, మార్కెట్ పరిసరాలను శుభ్రపరచడం జరిగిందని, మార్కెట్లో అన్ని మౌలిక వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, యువ నాయకులు అలపాటి అచ్యుతానంద రెడ్డి పాల్గొన్నారు.

## ఆ కల్లు దుకాణాన్ని తక్షణమే తొలగించాలని కంది గ్రామస్తుల ఆందోళన

సంగారెడ్డి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

న్యూస్ ప్రతినిధి...





సంగారెడ్డి జిల్లాకంది మండలం, కందిగ్రామంలోని పాఠశాల సమీపంలో ఉన్నటువంటి కల్లు దుకాణాన్ని తీసేయాలని సంగారెడ్డి పట్టణంలోని మద్య నిషేధ మరియు మద్యపాన అధికారి కార్యాలయంలో సూపరిండెంట్ నవీన్ చంద్రకు కంది గ్రామ ప్రజలలందరు కలిసి ఒక వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు తమ వినతిపత్రంలో పేర్కొంటూ ు గ్రామంలోని శిశు మందిర్ స్కూల్ పక్కనే ఉన్న కల్లు దుకాణం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆ కల్లు దుకాణం రాత్రి 11నుండి 12 గంటల వరకు నడపడం వల్ల ఆ ప్రాంతంలో మద్యం సేవించే వ్యక్తులు అనుచిత ప్రవర్తనకు దిగుతున్నారని పేర్కొన్నారు. కల్లు తాగిన తరువాత ఆ వ్యక్తులు మూత్ర విసర్జన చేయడం, ఇళ్ల ముందు ఖాళీ పాకెట్లు పడేయడం, చిన్నపిల్లలు మరియు మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల వల్ల జ్వరాలు, అనారోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శిశు మందిర్ స్కూల్ పక్కనే ఉన్న ఈ కల్లు దుకాణం చిన్నపిల్లల రాకపోకలకు ప్రమాదకరంగా మారిందని, గణపతి చౌక్ మధ్యలో ఉన్న ఈ దుకాణాన్ని తక్షణమే తొలగించాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## దేశ సమైక్యతకు పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్

-సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డా. సుధాకర్ గౌడ్

కామారెడ్డి ,అక్టోబర్ 31, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి మరియు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల పరిధిలోనిదక్షిణ ప్రాంగణంలో జాతీయ సేవా పథకం యూనిట్ 5,6 ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు పాటుపడిన గొప్ప మహనీయులు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని స్వాతంత్ర్యానంతరం ఒక్క తాటిపైకి తెచ్చి భారతవదేశంగా ఏర్పాటుచేశారని అన్నారు. అందుకే ఆయన సేవలను గుర్తిస్తూ ఆయన స్మృతి అర్థం కావ్ను విగ్రహాన్ని సబర్మతి తీరంలో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు ఆయన చేసిన సేవలను గుర్తించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ అధికారులు డా. అంజయ్య బందెల, డా. హరిత లక్కరాజు లు అధ్యాపకులు విద్యార్థులచే ఐక్యత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి , అధ్యాపకులు డాక్టర్ లలిత , హాస్టల్ వార్డెన్లు డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత ఏపీఆర్ఓ డాక్టర్ సరిత పిట్ల, అధ్యాపకులు డాక్టర్ నారాయణ డా .నరసయ్య , డా. రమాదేవి, దిలీప్, శ్రీమాత , డా. ఆఫ్రీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు కార్తీక దీపోత్సవ వేడుకను విజయవంతం చేయండి

-గుత్తా వెంకటేశ్వర్లు

అక్టోబర్ 31 రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నేడు జరుగు సామాజిక సమరసత కార్తీక దీపోత్సవం కార్యక్రమం నేడు సాయంత్రం 5 గంటలకు కార్తీక దీపోత్సవ వేడుకను నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు గుత్తా వెంకటేశ్వర్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహామండలేశ్వరులు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానందగిరి స్వామీజీ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్, సిద్దిపేట,. శ్రీ అప్పల ప్రసాద్ జి. సామాజిక సమరసత కళా విభాగం జాతీయ కన్వీనర్ పాల్గొంటారని గుత్తా వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్తీక మాసమునకు శివ కేశ మాసమని ఈకార్తీకమాస వ్రతం



కనుక భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి దీపారాధన మహోత్సవములో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఆహ్వానించువారు గుత్తా వెంకటేశ్వర్లు, కోటేరు మోహన్ రెడ్డి, దొండపాటి శ్రీనివాసరావు, గాడిచర్ల సత్యనారాయణ, బోయినపల్లి కోటిరెడ్డి, భూక్య బస్సీ లాల్, ఎర్ర రమేష్, గుండ్ల ముత్తయ్య, నల్లమోతు రంగారావు తదితరులు ఈ కార్తీక మాసం దీపోత్సవం విజయవంతం చేయాలని మండల ప్రజలు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని మనవి

# కులాంతర వివాహలతో కుల నిర్మూలన సాధ్యం

– రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సిద్దిపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక):

కులాంతర వివాహలతోనే కులనిర్మూలన సాధ్యమవుతుందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ బావించాడని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సిద్దిపేట పట్టణానికి చెందిన శివకుమార్, సంధ్యల ప్రేమ కులాంతర వివాహం శుక్రవారంనాడు సుషిల్ బ్యాంకెట్ హాల్ లో జరిగిన వివాహం జరిగింది. ఈ వివాహానికి హజరై నూతన వధువరులను రాష్ట్ర



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ కులాంతర వివాహలు సమాజ పురోగతికి బాటలు వెస్తాయని తద్వారా కుల అసమానతలు రూపుమస్తాయన్నారు. కులాంతర వివాహలను ప్రొత్సహించాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అండగా నిలువాలన్నారు. కుల అడ్డుగొడలను కులాంతర వివాహలు బద్దలు కొడుతాయన్నారు. కులనిర్మూలన కోసం ఉద్యమించాలన్నారు. ఈ వేడుకలో జర్నలిస్టు, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత సమగ్రతల కోసం నిత్యం పాటుపడిన మహోన్నత నేత, ఇందిరమ్మ

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో కొత్వాల ఆధ్వర్యంలో ఇందిరమ్మకు ఘన నివాళి దేశ సమైక్యత సమగ్రతల కోసం నిత్యం పాటుపడిన మహోన్నత నేత,ఇందిరమ్మ,అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు.ఉక్కు మహిళ,దేశ మాజీ ప్రధాని భారతరత్న,దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి,సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో,కొత్వాల, నాయకత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక దమ్మపేట సెంటర్ లో,ఇందిరా గాంధీ, విగ్రహానికి అయ్యప్ప నగర్ లోని,పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, ఇందిరా చిత్రపటానికి,కొత్వాల, తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి,ఘనంగా,నివాళులర్పించారు.ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ గరీబి



హటావో,బ్యాంకుల జాతీయం, రాజభరణాల రద్దు,20 సూత్రాల లాంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతి కోసం పాటుపడిన,ఇందిరమ్మ, చిరస్మరణీయురాలని అన్నారు. ఇందిరమ్మ కుటుంబం నుంచి వచ్చిన,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని,దేశ ప్రధానిగా చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని అప్పుడే ఇందిరాగాంధీ ఆత్మకు శాంతి చేకూరుతుందని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు,సాదం



రామకృష్ణారావు,బద్ది కిషోర్, ఎస్వీఆర్కే ఆచార్యులు,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,చెన్నూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,అగ్ని మండల భాస్కర్ ,కాపర్తి వెంకటాచారి,దారా చిరంజీవి,నల్లమల్ల సత్యం,డిష్ నాగేశ్వరరావు,గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి,ఎస్.కె చాంద్ పాషా,వాసుమల్ల సుందర్రావు, భూక్య గిరి ప్రసాద్,ఎస్కే గద్దర్ భాష, కటుకూరి శేఖర్,సందు ప్రభాకర్,కొత్తపల్లి రవి,మందా మురళి,సాంబయ్య,ఎస్కే మూన్య, పి వెంకటేశ్వర్లు,కే కిరణ్, సూర్యకిరణ్,యమ్మన మల్లికార్జున్, భాషబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర తుఫాన్ వల్ల రైతులకు కలిగిన పంట నష్టాన్ని అధికారులు అంచనాలు ప్రభుత్వానికి నివేదించాలి

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలంలో పర్యటించి దెబ్బతిన్న పంటను పరిశీలించిన కొత్వాల, ఇటీవల,మొంథా తుఫాన్, వలన రైతులకు కలిగిన పంట నష్టాన్ని అధికారులు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని పలు గ్రామాల్లో,కొత్వాల,పర్యటించారు.సంగెం, నారాయణరావు పేట, గ్రామాల్లో నీట మునిగిన వరి పంటకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు.వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ,మొంథా



తుఫాన్, రాష్ట్రంలోని రైతులను నట్టేట ముంచిందన్నారు.అకాల వర్షంతో చేతికి అందిన,వరి,పత్తి,మిర్చి పంటలు,దెబ్బతిన్నాయన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంట అకాల వర్షం కారణంగా తడిసి ముద్దయిందన్నారు. చేతికొచ్చిన వరి,పత్తి,మిర్చి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని,కొత్వాల, అన్నారు.వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సర్వే చేసి పంట నష్టాన్ని అంచనాలు వేయాలని అన్నారు.తద్వారా ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలన్నారు.పంటలు



నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు,పెద్దమ్మ గుడి డైరెక్టర్ భూక్య గిరి ప్రసాద్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, గంగుల వెంకటేశ్వర్ రెడ్డి,బెల్లం మల్లేష్,రైతులు నేలపట్ల శ్రీనివాస్ రెడ్డి,మట్ట చిన్న సీతారాం రెడ్డి, జర్పుల లక్ష్మయ్య ,గుర్రం హుస్సేన్, ఇంగాలపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

-టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

ఉమ్మడి ఖమ్మం జిల్లా, వైరా నియోజక వర్గం , వైరాలోని పరుచూరి గార్డెన్స్ నందు కాకర్ల కు చెందిన అల్లడి యాలాద్రి కుమార్తె నిహారిక వెడ్స్ ఉపేందర్ రావు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది వైరా నియోజకవర్గం,జూలూరుపాడు మండలం ఎల్లంకి గార్డెన్స్ నందు దేగలమడుగుకు చెందిన తాళ్ల ముత్తయ్య లక్ష్మీ దంపతుల కుమారుడు వినోద్ కుమార్ వెడ్స్ సుప్రజ వివాహ వేడుకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా ఓబీసీ చైర్మన్ అల్లాడి.నరసింహారావు,సిద్దిక్ నగర్ సర్పంచ్ కృష్ణారావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, జవ్వాది ప్రహ్లాదు, రవీందర్, మహేష్,



సూరయ్య,వెంకటేష్, నరేష్, వెంకటనారాయణ, రాంభద్రయ్య, కోటేష్,సుదర్శన్,శ్రీనివాస్ బందుమిత్రులు పాల్గొన్నారు.

## అజహారుద్దీన్ కు మంత్రి పదవి రావడంతో హర్షం...

-నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ నిజామోద్దీన్..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 31.

కాంగ్రెస్ నేత, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజహారుద్దీన్ కు మంత్రి పదవి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీ ఎమ్మెల్యేలు ఎవరు గెలవకపోవడంతో మంత్రివర్గ విస్తరణలో ముస్లింలకు చోటు లభించలేదు. 2023 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ అజహారుద్దీన్ పోటీచేసి ఓటమి పాలు కావడంతో ప్రస్తుతం రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ముస్లిం మైనారిటీలకు మంత్రివర్గంలో చోటు కల్పించడంతో నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు...

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి..




వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 31 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. వీణవంక మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గరీబి హటావో నినాదంతో గ్రామ గ్రామాన ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించింది అని, పేదరిక నిర్మూలన అహర్నిశలు కష్టపడిందని, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతర శ్రమించిన శ్రమజీవి అని, ఆనాడు నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమమే ధ్యేయంగా ఆరు గ్యారెంటీలతో ప్రజా ప్రభుత్వం ప్రజాక్షేత్రంలోదూసుకెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, మాజీ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, కర్ర తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ రమేష్,యువ నాయకులు అఖిల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏక్తా దివాస్ తో ఐక్యత సాధించాలి

-యస్ ఐ అజయ్ కుమార్




మోతె అక్టోబర్ 31తెలంగాణ పత్రిక

ఏక్తా దివాస్ తో ప్రతి ఒక్కరు ఐక్యత తో ఉంటే దేనినైన సాధించ వచ్చునని యస్ ఐ అజయ్ కుమార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ఎక్తా దివాస్ లో భాగంగా రన్ ఫర్ యూనిటీ ని సుమారు మూడు కిలోమీటర్లు వరకు నిర్వహించడం జరిగింది అనంతరం అయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జిల్లా యస్పి ఆదేశాల ప్రకారం మండలం లోని వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు యువకులు ర్యాలీ లో పాల్గొని విజయ వంతం చేశారని చెప్పారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు శంకర్ నాయక్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న , బి జె పి నాయకులు గట్టి కొప్పుల వీరా రెడ్డి , రామ చంద్రయ్య , వెంకన్న , నర్సయ్య , పోలీసు సిబ్బంది తదితరులు

## జాతీయ సమైక్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి : సీఐ శశిధర్ రెడ్డి




**మందమర్రి టౌన్ అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**

మందమర్రి, కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ, జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత తొలి ఉప ప్రధాని, హెూం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం మందమర్రి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ శశిధర్ రెడ్డి, తహసీల్దార్ సతీష్, జీఎం రాధాకృష్ణ కమిషనర్ రాజలింగు,హాజరయ్యారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానం నుండి 2కే రన్ ను తహసీల్దార్ సతీష్ జెండా ఊపి ప్రారంభించారు. రన్ లో పట్టణ పోలీసులు, విద్యార్థులు, యువతతో పాటు పలు రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి, జీఎం రాధాకృష్ణ, తహసీల్దార్ సతీష్ కమీషనర్ రాజలింగు మాట్లాడుతూ ఐక్యతా స్ఫూర్తితో సమాజంలో శాంతి, సహకారం నెలకొల్పేలా ప్రజలు కృషి చేయాలి. ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, సింగరేణి అధికారులు, పట్టణ యువత, వాకర్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



**ఓదెల, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)**

ఓదెల మండల కేంద్రంలో పోత్కపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 2కే రన్ కార్యక్రమాన్ని ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని చేశారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ 2025 లో భాగంగా 2కె రన్ ప్రోగ్రామ్ ను చేపట్టారు. ఓదెల గ్రామంలోని జగదాంబ సెంటర్ నుండి ఓర్ర గడ్డ వరకు రన్నింగ్ పోటీలను నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల యువకులు, ప్రైవేట్ వైద్యులు, స్వచ్ఛంద కార్యక్రమాల వారు దాదాపు 200 మంది పాల్గొన్నారు. వారందరికీ పోత్కాపల్లి పోలీసులు ముద్రించిన 2కే రన్ టీ షర్టులను పంపిణీ చేశారు. అనంతరం డీజే సాంగ్ తో యువతను ఉర్రీతలు ఊహించిన ఎస్సై ఈ సందర్భంగా సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో ముందుకు సాగాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాలు యువత ముందుండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడితే జీవితంతో పాటు, కుటుంబం మొత్తం అంధకారంలోకి వెళ్ళిపోతుందని వివరించారు. సమాజ హితానికి పోలీసులతో యువకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం 2కె రన్ పోటీలో విజేతలకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. పోలీసులు మంచి వ్యక్తుల తో ప్రేమగా ఉంటామని, చెడువారితో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడగుంట చిన్నస్వామి, అల్లం సతీష్, గుగులోతు నిమ్మ నాయక్, ప్రైవేటు వైద్యులు కనికి రెడ్డి సతీష్, మెరుగు భీష్మాచారి, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఎండి సర్వర్, పోత్కపల్లి పోలీసు సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**లోకేశ్వరం అక్టోబర్ 31 ( తెలంగాణ పత్రిక):**



మతిస్థిమితం కోల్పోయి అదృశ్యమైన వ్యక్తి మృతదేహం శుక్రవారం లోకేశ్వరం మండలంలో లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన మతిస్థిమితం కోల్పోయిన దుండు చిన్న భోజన్న(64) అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం అదృశ్యమవటంతో కుటుంబ సభ్యులు నాలుగు రోజుల క్రితం లోకేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ అశోక్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో శుక్రవారం అబ్దుల్లాపూర్ గ్రామ సమీపంలోని గోదావరి పరివాహ ప్రాంతంలో మృతదేహం కనిపించడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా సదరు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మృతదేహం దుండు చిన్న భోజన్నదిగా నిర్ధారించారు. పంచనామానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై అశోక్ తెలిపారు.

# ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

**-పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు.ఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, ర్యాలీగా తరలివెళ్లి ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అంతకుముందు ఇందిరా భవన్లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి,మౌనం పాటించి, నివాళులు అర్పించారు.ఇందిరా గాంధీ అమర్ రహే మా బేటా కా బలిదాన్ యాది కరే గా హిందుస్థాన్ కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం అనంతరం దేశం కోసం దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలు త్యాగం చేసింది.ఖలిస్తాన్ ఉగ్రవాదులను నిలువరించేందుకు చర్యలు చేపట్టి ప్రాణాలు పోగొట్టుకున్నారు. పాకిస్తాన్తో ముప్పు వాటిల్లకుండా ఇందిరా గాంధీ రాజ్యాంగ నీతితో పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా చీల్చి, దేశంలో శాంతి నెలకొల్పారు. బ్యాంకులను జాతీయం చేసి, సామాన్యులకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. దున్నే వాడిదే భూమి అని యాజమాన్య హక్కులు కల్పించారు.ప్రతి గ్రామంలో భూమి సేకరించి, ఇల్లు నిర్మించిన ఘనత ఇందిరమ్మదే. ఇందిరమ్మ గృహ సముదాయం లేని గ్రామం లేదు.ఇందిరా గాంధీ అమలు చేసిన పథకాలు నేటి ప్రభుత్వాల పథకాలకు బాటలు వేశాయి.కుల వృత్తిలపై హక్కులు,ఆధిపత్యం కల్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అంటే ఇందిరమ్మ రాజ్యం స్థాపన.తాగటానికి నీళ్లు లభించని ప్రాంతంలో శ్రీరామ్ ప్రాజెక్ట్ నిర్మించి, సస్యశ్యామలం చేశారు.పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు భారత ఆహార సంస్థ ఏర్పాటు చేశారు.ఇందిరా గాంధీ,ఆలోచన విధానం, ఆదర్శనీయం.తల్లి బాటలో నడిచిన తనయుడు రాజీవ్ గాంధీ.ప్రపంచ శాంతి కోసం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు త్యాగం చేశారు.కుల మతాలకు అతీతంగా యావత్ జాతిని ఏకాటిపైకి తీసుకు వచ్చేందుకు రాహుల్ గాంధీ భారత జో డో యాత్ర నిర్వహించారు. ఇందిరా గాంధీ పార్టీ ఆశయాలు అందరికీ మార్గదర్శకం. దేశ సమగ్రత కోసం ప్రాణ త్యాగం చేసిన ఇందిరా గాంధీ నీ ప్రతి భారతీయ పౌరుడు స్మరించుకుంటారు.

# హైదరాబాద్ లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం







**-ముఖ్య అతిథులు గా హాజరైన సినీ హీరో చిరంజీవి, డిజిపి శివధర్ రెడ్డి, కమిషనర్ సజ్జనార్...**

**-పాల్గొన్న పలువురు ఉన్నత అధికారులు..**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:**

హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ యూనిటీ ఏడు జోన్లలో నిర్వహణ.భారతదేశ ఉక్కు మనిషి,అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం)గా జరుపుకుంటున్న సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీస్లు శుక్రవారం ఉదయం రన్ ఫర్ యూనిటీ ని ఘనంగా నిర్వహించారు.. ఈ రన్ ముఖ్యంగా పీపుల్స్ ప్లాజా,నెక్లెస్ రోడ్, హైదరాబాద్తో పాటు సిటీ పోలీస్ పరిధిలోని ఏడు జోన్లలో ఘనంగా నిర్వహించినారు. భారతదేశ రాజకీయ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన అద్భుతమైన కృషిని స్ఫూర్తిగా తీసుకుని, దేశ సమైక్యత, సమగ్రత మరియు భద్రతకు కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటి చెప్పడం జరిగింది. ఈ 'రన్ ఫర్ యూనిటీ' లో సుమారు 5000 మంది పౌరులు, రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సినీ హీరో,మాజీ కేంద్ర మంత్రి కొణిదెల చిరంజీవి, ముఖ్య అతిథిగా డిజిపి బి.శివధర్ రెడ్డి హాజరయ్యారు. మాజీ ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, అడిషినల్ డిజిపి ఎల్అండ్ ఓయం.యం. భగవత్,హైదరాబాద్ కమిషనర్వి.సి.సజ్జనార్, లా అండ్ ఆర్డర్ జాయింట్ సిపి తఫ్సీర్ ఇకుబాల్,జాయింట్ సిపి ట్రాఫిక్డి.జోయల్ డెవిస్, సెంట్రల్ జోన్ డిసిపి కె.శిల్పావల్లీ, డిసిపి స్పెషల్ బ్రాంచ్ కె.అపూర్వారావు, డిసిపి సైబర్ క్రైమ్ ధార కవిత,డిసిపి వుమెన్ సేఫ్టీ లావణ్య నాయక్ జాదవ్,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం సినీ హీరో,మాజీ కేంద్ర మంత్రి,కొణిదెల చిరంజీవి మాట్లాడుతూ సర్దార్ పటేల్ దృఢ సంకల్పం, విజన్ మరియు కార్యదీక్షత నేటి తరానికి ఆదర్శనీయం అని అన్నారు.560 ముక్కలైన దేశాన్ని ఒక్కటి చేసి, వన్ నేషన్ ని మనకు అందించిన గొప్ప వరం సర్దార్ పటేల్ అని తెలిపారు.యూనిటీ ఇన్ డైవర్సిటీ అనే పటేల్ సందేశాన్ని పోలీసులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం.డీప్ ఫేక్ అనేది పెద్ద గొడ్డలిపెట్టు లాంటిదని,ఈ సమస్యను డీజీపీ, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్గా తీసుకుని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం పరుగు మాత్రమే కాదు,అందరూ జాతీయ ఐక్యత కోసం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన కార్యక్రమం,సర్దార్ వల్లభాయ్ పటేల్ తన పట్టుదలతో 560కు పైగా ముక్కలైన సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి దేశాన్ని బలోపేతం చేశారని కొనియాడారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ మాట్లాడుతూ యవత సర్దార్ వల్లభాయ్ పటేల్ను ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని తెలిపారు.సైబర్ నేరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దు. ముఖ్యంగా డీప్ ఫేక్ అంశాన్ని సీరియస్గా తీసుకుని సైబర్ నేరస్థుల మూలాలపై దృష్టి సారించాము. పిల్లలు 5,000 ,10,000 కోసం సైబర్ నేరస్థులకు మ్యూల్ అకౌంట్స్ ఇవ్వడం వల్ల వారు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది,కాబట్టి జాగ్రత్తగా ఉండాలి అన్ని విసి.సజ్జనార్ తెలియజేశారు. ఈ కార్యక్రమములో హైదరాబాదు సిటీ పోలీసు అధికారులు,సిబ్బంది,యువత, తదితరులు పాల్గోన్నారు..

# దేశ సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి , అక్టోబర్ 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



దేశ సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ కార్యాలయం వద్ద ఎస్పీ రాజేష్ చంద్ర పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన 2కే రన్ జీవధాన్ స్కూల్ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు కొనసాగింది. అక్కడ సర్దార్ పటేల్ విగ్రహానికి ఎస్పీ రాజేష్ చంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూసర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చి ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడన్నారు. ఆయన స్ఫూర్తితో అందరూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలన్నారు. ప్రతిపౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 2కే రన్ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, జాతీయతా భావం పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ముస్తాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం

**ముస్తాబాద్ అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 2కే రన్ ను నిర్వహించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్బంగా నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ఎస్ఐ గణేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ దగ్గర నుండి ప్రారంభం అయ్యి ఏ ఎం ఆర్ గార్డెన్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో దాదాపు 200 సభ్యుల వరకు విద్యార్థులు,యువత, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం విజేతలకు బహుమతులు అంద చేశారు.

